జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 23 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 169 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ట్రంప్‌కు స్థానిక కోర్టులో షాక్

**75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయంపై ఆగ్రహం**
**ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా నిర్ణయం**
**ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం**

వాషింగ్టన్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది.

మిగతా 2లో..

## ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియాకు కొరత

**తక్షణం జోక్యం చేసుకోవాలన్న మంత్రి తుమ్మల**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) షట్‌డౌన్‌పై తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దీని వల్ల సుమారు 10 రోజుల పాటు యూరియా ఉత్పత్తికి

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టండి

**యువపారిశ్రామికవేత్తలకు అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి**

- ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో ముందుకు నడపాలి
- స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి
- కేంబ్రిడ్జ్ ప్రతినిధులను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేంబ్రిడ్జ్, లండన్ వర్సిటీలను సందర్శించిన రేవంత్ రెడ్డి
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించిన ముఖ్యమంత్రి
- తెలంగాణలో విద్యా, పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం
- యూనివర్సిటీ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి

మిగతా 12లో..


## సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

**ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాలకే బోనస్**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు సంబంధించి క్వింటాకు 500 రూపాయల బోనస్ పథకంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి నిజమైన లబ్దిదారులకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అయితే కొత్తగా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర అయోమయాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ బోనస్ సొమ్ము అందాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన

మిగతా 12లో..





## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం

**ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గామాలు**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు.ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులకు

మిగతా 12లో..

## సచివాలయం ముందు పెద్ద గుంత

**లంకె బిందల కోసం తవ్వారా అంటూ కేటీఆర్ సెటైర్లు**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని రోడ్ల దుస్థితికి సంబంధించిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఏకంగా తెలంగాణ సచివాలయం ముందే పెద్ద గుంత తవ్వి అలాగే వదిలేయడంపై ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భారీ గుంతను చూపిస్తూ ఎక్స్‌లో చేసిన పోస్టుపై ఇప్పుడు పెద్ద ఎత్తున

మిగతా 12లో..

## 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ**
**విచారణకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?

మిగతా 12లో..



## ప్రతి తీర్పు సరైనదిగా ఉండకపోవచ్చు

- న్యాయమూర్తులు దేవుళ్లు కాదుకదా!
- న్యాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి
- కోర్టులో మాటలూ, మౌనం కూడా ముఖ్యం
- జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): 'న్యాయమూర్తులు దేవుళ్లు కాదు. ప్రతి తీర్పునూ కచ్చితంగా సరైనదిగా ఇవ్వలేం' అని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ అన్నారు. న్యాయవ్యవస్థలో వినయం, బాధ్యత, మానవీయ కోణం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. శనివారం సుప్రీంకోర్టులో తన చివరి పని రోజున

మిగతా 12లో..

# కుమార్తె మాటలను మంత్రిగా సురేఖ ఖండించాలి

- ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం
- చర్యలు ఎప్పుడు తీసుకుంటామో చెప్పలేము
- పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు!
- టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి
- గాంధీభవన్‌లో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ భేటీ
- సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్
- కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం
- మరోసారి హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): మంత్రి కొండా సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి తెలిపారు. గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ క్రమశిక్షణ కమిటీలో ప్రధానంగా మూడు విషయాలపై సుదీర్ఘంగా చర్చించామని వెల్లడించారు. కొండా సురేఖ ఇచ్చిన రిప్లై, కొండా సుస్మిత మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను పరిశీలించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని సాధారణ వ్యక్తిగా అనుచిత వాఖ్యలు చేశారని దీనిపై, కొంతమంది ఎమ్మెల్యేలు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు ఇస్తామని చెప్పారన్నారు. అందరూ ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని

మిగతా 12లో..

## మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

**పిసిసి క్రమశిక్షణా సంఘానికి కొండా సురేఖ మరో లేఖ**
**కూతురు వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదన్న మల్లు**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమాన కరగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్

మిగతా 12లో..

## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

**ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది**
**ఉప్పల్ బాధితులతో హరీశ్ రావు**



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 12లో..



## పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

**ఆధునికత సాంకేతికతపై ప్రదర్శన**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజాలో పవర్ ఎగ్జిబిషన్-2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతల ను ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్ వ్యవస్థలు వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# సంపాదకీయం

## రూపాయి బియ్యంతో దళారుల దందా

ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్రమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అందిస్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకాడకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ధి అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్ధిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు-పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ.10 నుండి రూ.15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ.20 నుండి రూ.25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్ధిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీసైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ధి పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తసీఉకోనంత వరకు ఈ దందా ఆగదు. అక్రమంగా తరలింపు కూడా ఆతదని పాలకులు గుర్తించాలి.

# కుమార్తె మాటలను మంత్రిగా సురేఖ ఖండించాలి

మొదటిపేజీ తరువాయి..

మల్లు రవి స్పష్టం చేశారు. చర్యలు ఎప్పుడు తీసుకుంటామో ఇప్పుడే చెప్పలేమన్నారు. మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఇచ్చిన వివరణను కూడా పరిశీలించామన్నారు. కొండా సురేఖను గతంలో కాపాడానని, ఇప్పుడు అవకాశం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కొండా సుస్మిత లైన్‌దాటి నేరుగా సీఎంపైనే ఆరోపణలు చేశారని అనిరుద్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలు అంతగా హద్దులు దాటి మాట్లాడలేదన్నారు. వారు సీఎం గౌరవానికి భంగం కలిగించలేదన్నారు. మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే సుస్మిత వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కొండా సుస్మిత లైన్ దాటి ఆరోపణలు చేశారని అన్నారు. అనిరుధ్, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి హద్దు మీరలేదని చెప్పారు. పార్టీ లైన్ ఎవరు దాటినా చర్యలు తప్పవని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖ విషయంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. కొండా సురేఖ వివరణ చదివామని తెలిపారు. కొండా సుస్మిత మాటల వీడియోలను చూశామని చెప్పారు. ముఖ్యమంత్రిపై సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మంత్రి సురేఖ వివరణపై మరోసారి సమావేశం కావాలని భావించామన్నారు. క్రమశిక్షణ కమిటీకి మరి కొందరు ఎమ్మెల్యేలు మరిన్ని వివరాలు ఇస్తామన్నారని చెప్పారు. అలాగే, చిన్నారెడ్డి వివరణ లేఖ చదివామని మల్లు రవి అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలు చూశామని తెలిపారు. చిన్నారెడ్డి విషయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డితో మాట్లాడతామని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలకు, మేఘారెడ్డి ఫిర్యాదుకు చాలా అంతరం ఉందని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడిన అంశాలు తనకు తెలుసని.. కానీ ఒక ప్రాసెస్ ప్రకారం విచారణ ఉంటుందని మల్లురవి తెలిపారు. ఆయా వ్యక్తులపై తమకు ఎలాంటి అభిప్రాయం ఉండదని చెప్పారు. పార్టీనే తమ మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ వివరణ లేఖ తమకు అందిందని మల్లురవి తెలిపారు. తన వ్యాఖ్యలపై కంది శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారని అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిని ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేశామని చెప్పారు. కంది శ్రీనివాస్ రెడ్డి అంశాన్ని సైతం మరోసారి కూర్చొని మాట్లాడతామని మల్లురవి పేర్కొన్నారు.

## మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని, దీన్ని కమిటీ పరిశీలించాలని కోరారు. అవమానకర వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వెనుక ఉండి వ్యవహారాన్ని నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ కొనసాగుతుండగానే తనపై బహిరంగ విమర్శలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, చర్యలు కోరడం వెనుక ఉద్దేశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అన్నది పరిశీలించాలని సురేఖ కోరారు. సీనియర్ బీసీ మహిళా నాయకురాలిపై సామూహిక దాడులు జరుగుతున్నా పార్టీ మౌనం వహించడం ఆందోళనకరమని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. మరోవైపు, మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందు ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కుమార్తె వ్యాఖ్యలను ఒక మంత్రిగా ఆమె ఖండించాలని సూచించారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నారన్నారు. సురేఖ వివరణపై ఎప్పుడు చర్యలు తీసుకుంటామో చెప్పలేమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె వ్యాఖ్యలపై కొండా సురేఖ వివరణ చూశామని తెలిపారు. 'ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాటల వీడియో కూడా పరిశీలించాం.. ఆయన ఇచ్చిన వివరణను సైతం కమిటీ పరిశీలించింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో ప్రొసీజర్ ప్రకారం వెళ్తాం.. రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదు.. వ్యాఖ్యలపై సుమోటోగా తీసుకోవాలా? లేదా?అనేది పరిశీలిస్తున్నాం' అని మల్లు రవి ఈ సాయంత్రం మీడియాకు తెలిపారు.

### ప్రతి తీర్పు సరైనదిగా

## ఉండకపోవచ్చు

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా భావోద్వేగంతో కీలక వ్యాఖ్యలు చేశారు. 'రాజ్యాంగం, న్యాయమూర్తులు కేవలం చట్టాన్ని సరిగ్గా వర్తింపజేయాలని మాత్రమే కోరడం లేదు. చట్టాన్ని న్యాయబద్ధంగా అమలు చేయడం కూడా అంతే ముఖ్యం. కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తిని కేవలం పిటిషనర్‌గా కాకుండా ఒక మనిషిగా చూడాల్సిన అవసరం ఉంది. ఒక పిటిషన్ కేసుకు సంబంధించిన వాస్తవాలను మాత్రమే చెబుతుంది. కానీ కోర్టును ఆశ్రయించిన వ్యక్తి ఇప్పటికే ఏం కోల్పోయాడు? తనకు కోర్టు నుంచి ఏం ఆశిస్తున్నాడు? వంటి విషయాలను అది చెప్పదు. అందుకే న్యాయమూర్తికి వినయం అవసరం' అని జస్టిస్ కరోల్ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల తన న్యాయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు జస్టిస్ కరోల్. సుమారు 40 ఏళ్లపాటు కోర్టు గదుల్లో గడిపినట్లు తెలిపారు. తొలుత న్యాయవాదిగా, ఆ తర్వాత 19 ఏళ్లపాటు న్యాయమూర్తిగా సేవలందించానని చెప్పారు. కోర్టులో వినిపించే వాదనలతో పాటు మౌనంలో దాగి ఉన్న మాటలను కూడా న్యాయమూర్తులు అర్థం చేసుకోవాలని అన్నారు. న్యాయ ప్రక్రియలో న్యాయవాదులు చేసే వాదనలే కాకుండా, మాటల మధ్యలో బాధితులు కోరుకునేది ఏమిటో గుర్తించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. 1996లో తొలిసారి సుప్రీంకోర్టు మొదటి నంబర్ కోర్టులోకి వెళ్లిన గుర్తు చేస్తూ, అప్పట్లో న్యాయమూర్తుల బెంచ్ దాదాపు ఆరు అడుగుల ఎత్తులో ఉన్నట్లు తనకు అనిపించిందన్నారు.

# హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టండి



మొదటిపేజీ తరువాయి..

చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను



ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది.

భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు.

ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన రేపటితో పూర్తవ్వనుంది. ఆయన అమెరికా పర్యటనకు కేంద్రం నో చెప్పడంతో లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. పెట్టుబడుల కోసం వెళ్లే పర్యాటనలను అడ్డుకోవడం ముమ్మాటికీ అన్యాయమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ పెద్దలు తమకు కావాల్సిన వారికి అనుమతి ఇస్తారని, తెలంగాణ సీఎంకు మాత్రం విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు.
అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, పెట్టుబడులు వస్తే తెలంగాణతో పాటు దేశానికి కూడా లాభమేనన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పర్యటనలను అడ్డుకుంటోందని ఖర్గే ఆరోపించారు. ముఖ్యమంత్రులు వెళ్లి పెట్టుబడులు తెస్తారనే భయం వారిలో ఉందన్నారు. అన్నీ తమ ద్వారా జరగాలనేది కేంద్రం సంకుచిత ఆలోచన అని ఖర్గే విమర్శించారు. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు లండన్ యూనివర్సిటీ ప్రతినిధులు సీఎంకు తెలిపారు. లండన్ యూనివర్సిటీ ప్రతినిధులు అక్కడి సెనేట్ హౌస్‌లో సీఎం రేవంత్ రెడ్డి బృందంతో చర్చించింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ ప్రతినిధి బృందాలు కూడా పాల్గొన్నాయి. యూనివర్సిటీకి చెందిన వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు అందించేలా హైదరాబాద్‌లో క్యాంపస్‌ను ఏర్పాటుకు యోచిస్తున్నట్టు యూనివర్సిటీ ప్రతినిధులు వివరించారు. లండన్ యూనివర్సిటీకి చెందిన వివిధ విద్యా విభాగాలను ఒకే అకడమిక్ ఫెడరేషన్‌గా అనుసంధానించే విధంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని చెప్పారు. అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించినందున.. సీఎం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటన ఇవాళ ముగించుకొని హైదరాబాద్ బయలుదేరనున్నారు. సీఎం సలహాదారు రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్ తదితరులు అమెరికా వెళ్లి హార్వర్డ్, ఎంఐటీ, నార్త్ ఈస్టర్న్, వర్జీనియా టెక్ వంటి ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి పలు ఎంవోయూలు చేసుకోనున్నారు.

### గచ్చిబౌలిలో కుప్పకూలిన

## ఏడంతస్తుల భవనం

మొదటిపేజీ తరువాయి..


ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

మొదటిపేజీ తరువాయి..

అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ం భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ం నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు



మొదటిపేజీ తరువాయి..

ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

## ట్రంప్‌కు స్థానిక కోర్టులో షాక్

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

## ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్‌తో యూరియాకు కొరత

మొదటిపేజీ తరువాయి..

అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో యూరియా డిమాండ్ అధికంగా ఉన్న వేళ ఈ షట్‌డౌన్ ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ రాశారు. గత ఖరీఫ్ సీజన్‌లో112 రోజుల పాటు ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి నిలిపి వేశారని గుర్తు చేశారు. ఈ సంస్థ తరచూ షట్‌డౌన్ కారణంగా రాష్ట్రంలో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా రైతులకు యూరియా అందించడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలకమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం షట్‌డౌన్‌ను త్వరగా ముగించి యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ లోటును ఇతర దేశీయ ఎ÷-లాంట్లు, దిగుమతుల ద్వారా భర్తీ చేయాలని కేంద్రానికి ఆయన విన్నవించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ముందస్తుగా తగినంత యూరియా నిల్వలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేటి (ఆగస్టు 22) నుంచి రామగుండం ఎరువుల కర్మాగారాన్ని షట్‌డౌన్ చేసిన సంగతి తెలిసిందే.

## సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

మొదటిపేజీ తరువాయి..

7 రకాల సన్న వరి విత్తనాలను మాత్రమే సాగు చేసి ఉండాలి. అందులో ఆర్ఎస్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638 (కూనారం వరి-2), జైశ్రీరామ్, కేఎన్ఎం 7715, బీపీటీ 5204 (సాంబమసూరు), హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి) రకాలు ఉన్నాయి. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాలకు వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, కొనుగోలు బిల్లు సమర్పించి సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. నెల రోజుల కిందటే విత్తనాలు కొనుగోలు చేసినందున ఇప్పుడు పాత బిల్లులు దొరకక, దుకాణాల చుట్టూ తిరగలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలాచోట్ల వ్యాపారుల వద్ద రికార్డులు లేకపోవడంతో వాగ్వాదాలు జరుగుతున్నాయి. మరోవైపు మార్కెట్లో లభించే ఇతర రకాల సన్న వరిని సాగు చేసిన రైతులు తమకు బోనస్ వర్తించకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకుని సాగు చేసిన రైతులు కూడా ఏ దుకాణంలో నమోదు చేసుకోవాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి స్పష్టతనిచ్చారు. సొంత విత్తనాలు వాడిన రైతులు దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక వ్యవసాయ అధికారులకు సొంత డిక్లరేషన్ (÷ూ౹-÷బిఆ౹ఔజీసజీబితినీని) రాసి ఇస్తే సరిపోతుందని తెలిపారు. సెప్టెంబర్ 10 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మరింత సులభతరం చేయాలని రైతాంగం కోరుతోంది.

## సచివాలయం ముందు పెద్ద గుంత

మొదటిపేజీ తరువాయి..

చర్చ జరుగుతోంది. ఈ పోస్టుపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. సెక్రటేరియట్ ముందే ఇంత పెద్ద గుంత ఉంది. ఎవరైనా సెక్రటేరియట్ చూసుకుంటూ వస్తే ఈ గుంతలో పడి ఛస్తారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంతమంది పోలీసులు వెళుంటారు. ఇంతమంది జనాలు వెళ్తుంటారు.. అలాంటి చోట ఏంటి గుంతనా అని ప్రశ్నించారు. సీఎం గారూ హుస్సేన్ సాగర్‌ను ఇక్కడ కూడా పెట్టాలని అనుకుంటున్నారా? అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. రోజూ ఎంతోమంది తిరుగుతుంటారు.. దీన్ని క్లోజ్ చేద్దామన్న రెస్పాన్సిబిలిటీ ఉండదా? జీహెచ్ఎంసీ వాళు రోడ్లపై తిరుగుతూ చూడరా? అస్తమానం ఎవరో ఒకరు కంప్లయింట్ ఇస్తేనే తెలుస్తుందా? అని నిలదీశారు. వీలైనంత తొందరగా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అంతేకాకుండా.. లోపల ఇలాంటివి చాలా ఉన్నాయ్.. లోపల దాచిపెట్టాం అని జీహెచ్ఎంసీ అన్నట్లుగా క్యాప్షన్ పెట్టాడు. పోస్టు వైరల్‌గా మారడంతో హైదరాబాద్ రోడ్ల పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ కూడా స్పందించారు. లంకెబిందెల కోసం తవ్వుతున్నారేమో అని వ్యంగ్యంగా కామెంట్ పెట్టారు. దీనికి నవ్వుతున్న ఎమోజీని కూడా జత చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

- వొడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) :** పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని క్యాతనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత సాంకేతిక సిలబస్‌ను ఆధునికీకరించి ఏఐ, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో విద్యార్థులకు నైపుణ్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను ఆధునికీకరిస్తున్నామని, డిప్లొమా విద్యార్థులకు బీటెక్ రెండో సంవత్సరంలో లెటరల్ ఎంట్రీ అవకాశం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మొట్టె సుధాకర్, సృజన, గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు



**ఆసిఫాబాద్, ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. నిత్యజీవితంలో యోగా, క్రీడలు, నడక, వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు.

శనివారం హైదరాబాద్‌లోని షాప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా నోడల్ అధికారులతో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ శారీరక, భౌతిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేలా జిల్లాల వారీగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

జిల్లాస్థాయిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీతో అనుసంధానమై ఫిజికల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలని, వాటి ప్రణాళిక, సమన్వయం, అమలును అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్ పాల్గొన్నారు. జిల్లాలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

పాఠశాల విద్యాశాఖ, ఒలింపిక్ అసోసియేషన్, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు, క్రీడా క్లబ్బుల సభ్యులను భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నదీమ్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి రాందార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారుల ప్రత్యేక దృష్టి



**మంచిర్యాల రూరల్ ఆగష్టు 22 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. శనివారం నస్పూర్,మంచిర్యాల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను ఆయన సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా గుర్తించిన అనామలీలను క్షుణ్ణంగా పరిశీలించి,అవసరమైన చోట సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి తదుపరి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన క్షేత్రస్థాయి విచారణ అనంతరం నిర్ణీత సమయంలో జారీ చేయాలని తెలిపారు. అలాగే సాదా బైనామా, భూభారతి,రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను రికార్డుల ఆధారంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌తో పాటు రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,జాప్యం లేకుండా సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జానపద కళకు జీవం పోస్తున్న 'దరువు' భోజన్న







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి) :** జానపద కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు. పల్లె జీవన విధానాన్ని, ప్రజల భావోద్వేగాలను, పోరాట స్ఫూర్తిని తమ కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్న జానపద కళాకారులు సమాజానికి అందిస్తున్న సేవలు చిరస్మరణీయమైనవి. జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా అలాంటి కళాకారుల సేవలను స్మరించుకోవడం, వారిని ప్రోత్సహించడం ఎంతో అవసరం.

**'దరువు'నే తన ఇంటిపేరుగా మార్చుకున్న భోజన్న :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెదిన

జానపద కళాకారుడు దరువు భోజన్న తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దరువు కళపై ఉన్న మక్కువతో ఎన్నో సంవత్సరాలుగా కళనే నమ్ముకుని జీవిస్తూ, తనదైన శైలిలో దరువును ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా అనేక సన్మానాలు, అవార్డులు, రివార్డులు అందుకున్నారు. దీంతో భోజన్న పేరు కంటే 'దరువు భోజన్న' అనే పేరే ప్రజల్లో సుపరిచితమైంది.

**తెలంగాణ ఉద్యమంలోనూ దరువుతో ప్రత్యేక పాత్ర :** తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన అనేక కార్యక్రమాల్లో భోజన్న తన దరువు కళను ప్రదర్శించారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జానపద కళలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, తనదైన శైలిలో దరువుతో ప్రజలను చైతన్యపరిచారు. జానపద కళను కేవలం వినోదంగా కాకుండా ప్రజలను ఏకం చేసే, చైతన్యపరిచే శక్తివంతమైన సాధనంగా వినియోగించారు.

**పేదరికం వెంటాడినా కళను మాత్రం వీడలేదు :** ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ భోజన్న కళను మాత్రం వీడలేదు. పేదరికంలో ఉన్నా తనకు అన్నం పెట్టిన కళను నమ్ముకుని, జానపద కళకు తన జీవితాన్ని అంకితం చేశారు. కళాకారులకు తగిన ప్రోత్సాహం, గుర్తింపు లభిస్తే మరింత ఉత్సాహంతో కళారూపాలను ముందుకు తీసుకెళ్లగలమని ఆయన పేర్కొంటున్నారు.

**ప్రభుత్వం చేయూతనివ్వాలి :** జానపద కళలను, కళాకారులను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహించాలని దరువు భోజన్న కోరుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కళాకారులకు ప్రత్యేక పథకాలు, నిరంతర ఆర్థిక సహాయం, కళా ప్రదర్శనలకు అవకాశాలు కల్పించడంతో పాటు అవార్డులు, సన్మానాల ద్వారా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జానపద కళలు బతికితేనే మన పల్లె సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చేరుతాయి. అందుకే కళను నమ్ముకుని జీవిస్తున్న భోజన్న వంటి కళాకారులను ఆదుకోవడం సమాజం, ప్రభుత్వం బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉంది. జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా దరువు భోజన్నకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం







- గిరిజన విద్యార్థులకు నాణ్య మైన విద్య, మెరుగైన వస తులు కల్పిస్తాం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి) :** పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిం చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ కుమార్ అ న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వి ద్యారంగానికి అత్యంత ప్రా ధాన్యత ఇస్తూ, మారుమూ ల గిరిజన ప్రాంతాల విద్యా ర్థుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శనివారం మంత్రి ఉట్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ అ ఖిల్ మహాజన్ పూల మొక్కలు అందించి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్ ప్యా నెల్‌ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్యా నెల్ ఏర్పాటుకు సంబంధిం చిన వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏ ర్పాటు చేసిన దుస్తుల పం పిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద, గిరిజన విద్యార్థులు ఎలాం టి ఆర్థిక ఇబ్బందులు లేకుం డా విద్యను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. ఐటీడీఏ పరి ధిలోని పాఠశాలల్లో విద్యా ర్థులకు నాణ్యమైన యూని ఫాంలు, షూస్, పుస్తకాలు, ఇతర అవసరమైన సౌక ర్యాలు అందించడం ప్రభు త్వ బాధ్యతగా భావిస్తున్నా మని చెప్పారు. ఆశ్రమ, గు రుకుల పాఠశాలలను కా ర్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పి స్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకుని ఉన్నతల క్ష్యాలను సాధించాలని ఆ కాంక్షించారు. ఉపాధ్యాయు లు విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని మరింత అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీ సుకుంటామని మంత్రి తెలి పారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ సిబ్బంది సమస్య లను పరిష్కరిస్తామని హా మీ ఇచ్చారు. గిరిజన ప్రాం తాల సమగ్ర అభివృద్ధికి ప్ర భుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వస తులు, సంక్షేమ రంగాలను మరింత బలోపేతం చేస్తామ ని మంత్రి స్పష్టం చేశారు. గి రిజన ప్రాంతాల్లో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, శారీరక దారు ఢ్యంపై కూడా ప్రభుత్వం ప్ర త్యేక దృష్టి సారిస్తోందన్నా రు. ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డిజిటల్ తరగ తి గదులు, జూంబా, ఏరోబిక్స్ వంటి కార్యక్రమాలు ని ర్వహించడం అభినందనీ యమని పేర్కొన్నారు.

**ఉన్నత స్థానాలకు ఎదగాలి ఎమ్మెల్సీ దండే విఠల్ :** ఎమ్మెల్సీ దండే విఠల్ మా ట్లాడుతూ, పేద, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యా ర్థులు ఉన్నత విద్యను అ భ్యసించి కలెక్టర్లు, ఇంజనీ ర్లు, వైద్యులు, ఐఏఎస్, ఐ పీఎస్ వంటి ఉన్నత స్థానా లకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యా ర్థుల ముఖాల్లో చిరునవ్వు లు చూడాలనే ఉద్దేశంతో ఇ లాంటి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ట డీ సర్కిల్, గిరిజన స్టడీ స ర్కిల్ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమై న శిక్షణ అందిస్తూ అనేక మంది ఉన్నత స్థాయి ఉద్యో గాలకు ఎంపికవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఉ న్నత చదువులు, పోటీ పరీ క్షల కోసం ప్రత్యేక కోచింగ్ స దుపాయాలను మరింత వి స్తరించేందుకు ప్రభుత్వం కృ షి చేస్తోందన్నారు. విద్యార్థు లు కష్టపడి చదివి తల్లిదం డ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావా లని ఆకాంక్షించారు.




**పాఠశాలల అభివృద్ధికి సమ న్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్ర జాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న డిజిటల్ బోర్డులు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర ఆధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగంచే సుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థులు, గ్రామ స్తులు పాఠశాలల అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పిలు పునిచ్చారు.

**ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యం త్రాంగం ప్రత్యేక చర్యలు చే పడుతోందని తెలిపారు. ఆ శ్రమ పాఠశాలలు, గురుకు లాల్లో విద్యార్థులు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాలల్లో ఫౌం డేషనల్ లిటరసీ అండ్ న్యూ మరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అ మలు చేస్తున్నామని తెలి పారు. విద్యార్థుల్లో ప్రాథమి క అక్షరాస్యత, సంఖ్యా సా మర్థ్యాలను పెంపొందించేం దుకు ఉపాధ్యాయులకు క్ర మం తప్పకుండా శిక్షణ, నె లవారీ సమీక్షలు నిర్వహిస్తు న్నామని వివరించారు. వి ద్యార్థుల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని, ఉమ్మడి జిల్లా ఐటీడీ ఏ పరిధిలోని 400కు పైగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రూ. 20 కోట్లతో మరమ్మతు ప నులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఆశ్రమ పాఠశా లల్లో సీఆర్టీ సిబ్బంది కొర త, అత్యవసర ఆరోగ్య స మస్యలు, ఇతర సమస్యల ను పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉట్నూరు ఐటీడీ ఏ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తు న్న 'వికాసం స్కూల్' ను మ రింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అం దిస్తామని తెలిపారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఆరోగ్యం, పోషకాహారం అందించి వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం సమన్వయంతో పనిచే స్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ క మిషనర్ సంతోష్, ఎస్ ఈ టిడబ్ల్యూ ఫణికుమారి, అద నపు కలెక్టర్ రాజేశ్వర్, ఏ ఎ స్పీ రుత్విక్ సాయి కొటే, ఆ ర్డీఓ మోహన్ సింగల్, డి. ప్రే మకళ, డీటీడీఓలు అంబా జీ, నిహారిక, మార్కెట్ కమి టీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, స ర్పంచ్ అనిత జాదవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి

- 22ఏ నిషేధిత భూముల జాబితాలో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి:
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలు, తప్పిదాలపై సమగ్ర విచారణ జరిపించాలని, 22 జీఓలో తప్పిదాలు జరిగాయని స్వయంగా అంగీకరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని అడ్డుకోవడంతో రఘునాథ్ వెరబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యత అని, శాంతియుతంగా వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటుకు కట్టి బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ జీఓల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దోపిడీ పార్టీ అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 22 జీఓలో అనేక తప్పిదాలు ఉన్నాయని, వాటిని స్వయంగా రాష్ట్ర మంత్రులు అంగీకరించారని రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. 22 జీఓలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై వెంటనే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ, రమణ రావు, కమలాకర్ రావు, ఆకుల అశోక వర్ధన్, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ సప్న రాణి, బొడ్డు రఘునందన్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కస్తూరి నాగరాజు, బోట్ల సత్యం, బింగి ప్రవీణ్, నల్ల రవి, మద్ది సుమన్, రాకేష్ రెన్వ, సల్ల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**నేరడిగొండ, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు నేరడిగొండ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, అధ్యాపకుడు జగదీష్ తెలిపారు. నేరడిగొండ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ, రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ పాఠశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్‌లో విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు తొలి అడుగు

ఆర్లి (బి)లో 169.32 ఎకరాలకు
సెక్షన్ 11 నోటిఫికేషన్ జారీ



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఎయిర్ పో ర్స్, ఎయిర్ పోర్ట్ కల నెర వే రబోతోంది. ఆదిలాబాద్ లో ప్రతిపాదిత ఎయిర్ ఫోర్స్ స్టే షన్, సివిల్ ఎయిర్ పోర్ట్, ఏ ర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి అధికారిక అడుగు వేసింది. ఆర్లి (బి) గ్రామంలో 169.32 ఎకరాల భూసేకర ణకు జిల్లా యంత్రాంగం సెక్ష న్ 11 కింద ప్రాథమిక నోటి ఫికేషన్ ను 30.09.2025 న జారీ చేసింది. ఈ ఎయిర్ పోర్ట్ వల్ల ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాకు పెద్ద ఎత్తున అభివృద్ధి, ఉపాధి, అనుసం ధానం, భద్రత లభిస్తుంది.

వేగవంతంగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్న రాష్ట్ర ప్రభు త్వం, ముఖ్యమంత్రి ఎ. రే వంత్ రెడ్డికి, కేంద్ర ప్రభు త్వం, ప్రధాని నరేంద్ర మోదీ కి, రక్షణ శాఖకు స్థానికులు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి బా లూరి గోవర్ధన్ రెడ్డి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలి పారు. రైతులకు 2013 చ ట్టం ప్రకారం సరైన పరిహారం ఇచ్చి, త్వరగా భూసేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# 12వ జేబీసీసీఐ ఏర్పాటులో జాప్యాన్ని నిరసిస్తూ ఖధాన్ శ్రామిక్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం




**మంచిర్యాల, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** 12వ జేబీసీసీఐ కమిటీ ఏర్పాటు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ అఖిల భారత ఖాదాన్ మజ్దూర్ సంఘ్ ఆదేశాల మేరకు ఖధాన్ శ్రామిక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బుధవారం సోన్‌పూర్ బజారీ ప్రాంతంలోని ఆర్.ఎన్. కాలనీ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి సుమారు 450 మంది నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోల్ మహాసంఘ్ అధ్యక్షులు సంజయ్ చౌదరి, ఉపాధ్యక్షులు, ఈసీఎల్ మరియు సంతాల్ పరగణా కోలియరీ ఉద్యోగుల సంఘం సమన్వయకర్త, కోల్ ఇండియా సేఫ్టీ బోర్డు సభ్యులు నరేంద్ర సింగ్, ఉపాధ్యక్షులు, కంపెనీ జేసీసీ సభ్యులు అంగద్ ఉపాధ్యాయ్, ఖాన్ శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కంపెనీ జేసీసీ సభ్యులు వినోద్ సింగ్, మహామంత్రి మృత్యుంజయ్ సింగ్ పాల్గొన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి, ఖాన్ శ్రామిక్ కాంగ్రెస్ కోశాధికారి, ఖాన్ శ్రామిక్ కాంగ్రెస్ పదాధికారులు, సంతాల్ పరగణా కోలియరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రవీణ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12వ జేబీసీసీఐ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు, హక్కులు, వేతన సవరణ తదితర అంశాల పరిష్కారానికి జేబీసీసీఐ కమిటీ కీలకమైనందున, కమిటీ ఏర్పాటును ఇకపై ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రక్రియను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాడాలని కార్యకర్తలకు నాయకులు పిలుపునిచ్చారు.



## ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### డీఎంహెచ్ఓ డా. అల్లె శ్రీనివాసులు ఆదేశం

మహబూబ్‌నగర్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ): భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్, తాటిపత్రి, అన్నసాగర్ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న నూతన ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. అల్లె శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయా



గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణ పనులను డీఎంహెచ్ఓ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రాల స్థాయిలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని డా. శ్రీనివాసులు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సులభంగా అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. నూతన భవనాలు అందుబాటులోకి వస్తే ఆయా గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృ ఆరోగ్య, పోషణ కార్యక్రమ అధికారి డా. శంకర్, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీసైక్లింగ్ షెడ్డు పనులు వేగవంతం చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన
### చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మిక పర్యటన

నాగర్ కర్నూల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి): ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా చౌటపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేటనియోజకవర్గంలోని చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను, ఎస్ఐఆర్ ప్రక్రియ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పునర్వినియోగ ప్లాస్టిక్ ఆవశ్యకతను గుర్తించి, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి రీసైక్లింగ్ చేసే విధంగా యూనిట్‌నుఅందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. షెడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసిన వెంటనే రీసైక్లింగ్ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, రీసైక్లింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో



పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు, గ్రామ పారిశుద్ధ్యానికి ఈ యూనిట్ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం...చౌటపల్లి గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాల లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. 2002 నాటి ఓటరు జాబితాను ప్రస్తుత ఓటరు జాబితాతో అనుసంధానం చేసే క్రమంలో గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్న ప్రక్రియను, నోటీసుల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నోటీసు సంబంధిత ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, తమ అర్హతనునిరూపించుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించడానికి ఓటర్లకు తగిన అవకాశం కల్పించాలనిఆదేశించారు. ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత నిర్ధారణ అనంతరం వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా బీఎల్‌వోలు నోటీసులు జారీ చేసినప్పుడు సంబంధిత ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన అధికారిక ధ్రువపత్రాల్లో తమకు వర్తించే ఆధారాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అనర్హమైన లేదా అనుమానాస్పద నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత ఓటర్లకు తమ వివరణ, ఆధారాలను సమర్పించుకునే అవకాశం కల్పించాలని సూచించారు.మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించి జనరేట్ చేసిన దరఖాస్తులు, నోటీసులు సంబంధిత వ్యక్తులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఓటర్లు ఆధారాలు సమర్పించిన అనంతరం వాటి పరిశీలన, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి వివరించాలని కలెక్టర్ తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో యాదగిరి, ఎంఆర్వో సైదులు, సీఎల్పీఓ వెంకట్ ప్రసాద్, ఎంపిడిఓ అరుంధర్ రావు, ఎంపిఓ నిరంజన్, పీఆర్ఏఈ రమేష్, హౌసింగ్ ఏఈ తరుణ్, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ దేశాలమేరకు.ఎర్రవల్లి మండల పరిధిలోని షేక్ పల్లి,ససానులు గ్రామంలో స్మట్ రేషన్ కార్డుల పంపిణీ.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జిల్లా నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు గ్రామ సర్పంచ్ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## బెటాలియన్ పాఠశాల అభివృద్ధి అభినందనీయం

గద్వాల,ఆగస్టు 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయ




మని,పదో బెటాలియన్ అభివృద్ధికి అధికారులు,సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని టీజీఎస్పీ బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ అన్నారు.ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదో పోలీస్ బెటాలియన్ సాయుధ చైతన్య పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు,అతిథి గృహ భవనాన్ని శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అతిథులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ,అన్ని వసతులతో అదనపు తరగతి గదులను తక్కువ సమయంలో నిర్మించడం అ భిన oద నీయ మ న్నారు. బెటాలియ న్ అధికారులు,సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే పాఠశాల అభివృద్ధి సాధ్యమవు



తోందన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని,రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచేలా విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బెటాలియన్ పాఠశాలను అభివృద్ధి చేయడం,గత 20 ఏళ్లుగా పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు.ప్రస్తుతం వెయ్యికి పైగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించడం పాఠశాల ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. తక్కువ సమయంలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేసిన సిబ్బందిని అభినందించారు.పాఠశాల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.బెటాలియన్‌లో అవసరమైన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,బెటాలియన్ అభివృద్ధికి జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లవేళలా సహకరిస్తామని తెలిపారు.బెటాలియన్ సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో తమవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది అత్యవసర సమయాల్లో సేవలందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని అన్నారు.అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు సిబ్బందికి అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు.పాఠశాల అభివృద్ధిపై రూపొందించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను విద్యార్థులతో కలిసి తిలకించారు.కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజ్,అదనపు కమాండెంట్లు పార్థసారధిరెడ్డి,వెంకటరమణ,పాణి, డీఈఓ విజయలక్ష్మి ,ట్రాఫిక్ పోలీసులకు ఎంఈఓ అమీర్‌పాషా,పాఠశాల ప్రిన్సిపల్ శేషావలి,ఇతర అ ధికారులు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు విద్యా వాలంటీర్ల వ్యవస్థ

### 35 మందితో విజయవంతం..
### 100 మందితో మరింత విస్తరణ
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
### అద్భుతమైన కార్యక్రమం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ): విద్యార్థులను సరైన మార్గంలో నడిపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సమాజంలోని ప్రతి





ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తన సొంత నిధులతో నిర్వహిస్తున్న 'శతశాతం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ కోసం విద్యా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నూతనంగా నియమించిన విద్యా వాలంటీర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయస్సు నుంచే పిల్లల ఆలోచనా విధానం, ప్రవర్తన, చదువుపై ఆసక్తి తదితర అంశాలను నిరంతరం గమనించాలని సూచించారు. సరైన సమయంలో పిల్లలపై దృష్టి సారించకపోతే వారు చెడు మార్గం వైపు వెళ్లే అవకాశముందని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యా వాలంటీర్లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. విద్యా వాలంటీర్లు కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతున్నారా, హోంవర్క్ చేస్తున్నారా, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తున్నారా, చదువులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా వంటి అంశాలను గమనించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ, సమస్యలు, ప్రవర్తన, ఆలోచనా విధానాన్ని ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చన్నారు.

**ఆధునిక సాంకేతికతతో బోధన:**

విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సబ్జెక్టులపై అవగాహన, కాన్సెప్టులపై పట్టు కల్పించేందుకు 3డీ యానిమేషన్లు, డిజిటల్ లెర్నింగ్, యానిమేటెడ్ పుస్తకాలు, డిజిటల్ బోర్డులు వంటి ఆధునిక బోధనా విధానాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. ప్రయోగాత్మక విధానాల అమలుతో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం కూడా మెరుగుపడిందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో చిన్నచిన్న మార్పులు తీసుకురావడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచవచ్చని, అందుకే మూస పద్ధతులకు భిన్నంగా పరిశోధనాత్మకంగా, నిరూపితమైన విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

**35 మందితో మొదలై.. 100 మందికి విస్తరణ:**

విద్యా వాలంటీర్ల కార్యక్రమాన్ని తొలుత 35 మందితో ప్రారంభించి మంచి ఫలితాలు సాధించామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ ఫలితాల స్ఫూర్తితో ప్రస్తుతం 100 మంది విద్యా వాలంటీర్లతో కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ప్రారంభించిన ఈ విద్యా వాలంటీర్ల మోడల్‌ను భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, దేశస్థాయి మోడల్‌గా నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. విద్యా వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు సబ్జెక్ట్ నిపుణులు, ఉపాధ్యాయులు ఎంతో దూరం నుంచి వచ్చి సేవలందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సమష్టి కృషితో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, వాలంటీర్లు, సబ్జెక్ట్ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు.

**విద్యా విప్లవానికి నాంది :**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యా వాలంటీర్ల కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమమని అభివర్ణించారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యలో ఫలితాలు ఒక్క రోజులో సాధ్యం కావని, అయితే క్రమబద్ధమైన కృషి తర్వాత ఫలితాలు వచ్చినప్పుడు అవి ఎంతో గొప్ప అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఒక గ్రామం నుంచి ప్రారంభమయ్యే విద్యా విప్లవం మండలం, జిల్లా, రాష్ట్రం, దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళలను విద్యా వాలంటీర్లుగా నియమించడం ద్వారా నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మరింత పటిష్టంగా, సురక్షితంగా ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి కమిటీ సభ్యులు యువతకు మార్గదర్శకంగా నిలవాలి

### మత సామరస్యం, ఐక్యతతో పండుగలను ప్రశాంతంగా నిర్వహించాలి
### ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు వైరల్ చేస్తే చట్టపరమైన చర్యలు
### శాంతి కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ): రాబోయే పండుగలను మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి కోరారు. ముఖ్యంగా శాంతి కమిటీ సభ్యులు, మతపెద్దలు, ప్రజాప్రతినిధులు యువతకు మార్గదర్శకులుగా నిలిచి వారిని సన్మార్గంలో నడిపించాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కవాతు మైదానం హాల్‌లో జిల్లా ఎస్పీ జానకి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే వివిధ మతాల పండుగల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతలు, మత సామరస్యం, సోదరభావం, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసే అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో పండుగలను జరుపుకుంటూ శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. గతంలో పోలీసు శాఖకు అందించిన సహకారాన్ని అభినందిస్తూ, అదే స్ఫూర్తితో రాబోయే పండుగలను కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని కోరారు.

**యువతకు సరైన దిశానిర్దేశం:**

యువతలో సామాజిక బాధ్యత, మత సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించడంలో పెద్దలు కీలక పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. యువత వివాదాలు, గొడవలు లేదా ఇతరులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా వారికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత శాంతి కమిటీ సభ్యులు, మతపెద్దలు, సమాజ పెద్దలపై ఉందన్నారు.

**డీజేలపై నిబంధనలు పాటించాలి:**

పండుగల సమయంలో డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని డీజేలు, సౌండ్ సిస్టమ్‌లను నిబంధనలకు అనుగుణంగా పరిమితంగా వినియోగించాలని కోరారు.






**ఫేక్ న్యూస్‌పై పోలీసుల నిఘా:**

సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని ఎస్పీ సూచించారు. వివాదాస్పద, రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, ఒక మతం లేదా వర్గానికి వ్యతిరేకంగా ఉన్న సమాచారాన్ని ప్రచారం చేయడం, ఫేక్ న్యూస్‌ను వైరల్ చేయడం, నిర్ధారణ లేని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని వెంటనే నమ్మకుండా దాని వాస్తవికతను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పండుగల సమయంలో మత విద్వేషాలు, అపోహలు లేదా ఉద్రిక్తతలకు దారితీసే సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయవద్దన్నారు. తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు లేదా ఉద్దేశపూర్వకంగా వివాదాలకు దారితీసే సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై పోలీసు శాఖ నిఘా ఉంచుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎలాంటి వదంతులు, అనుమానాస్పద సమాచారం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు దృష్టికి వచ్చినా వాటిని నమ్మకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

**పోలీసులకు సహకరిస్తాం: శాంతి కమిటీ సభ్యులు:**

సమావేశంలో పాల్గొన్న వివిధ మతాల మతపెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మతాల ప్రజల మధ్య ఉన్న సోదరభావం, ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే పండుగలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని, యువతకు సానుకూల దిశానిర్దేశం చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని, పండుగల సందర్భంగా అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని ఎస్పీ డి.జానకి తెలిపారు. "మత సామరస్యం, సోదరభావం, ఐక్యత, శాంతియుత వాతావరణం ప్రతి ఒక్కరి బాధ్యత. మనమంతా కలిసి పండుగలను ఆనందంగా, ప్రశాంతంగా నిర్వహించాలి" అని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఆర్ఐ కృష్ణయ్య, వీఎచ్‌పీ అధ్యక్షుడు యాది రెడ్డి, ఎంఐఎం అధ్యక్షుడు హాదీ, జడ్చర్లకు చెందిన హిందూ, ముస్లిం మతపెద్దలు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాములు యాదవ్, కార్పొరేటర్లు, శాంతి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**తోటకూరి సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తోటకూరి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శనివారం వారి నీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ తరపున 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి.

ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు లిబొమ్మెర వీరాస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు సుధాకర్, అంజాద్ పాషా, మంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సిబ్బందికి భద్రత కల్పించాలని కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రం అందజేసిన ట్రస్మా సభ్యులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 22 :** శనివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రస్మా యూనియన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి భద్రత కల్పించాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ ,ఎస్పీలకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎస్పీ తో మాట్లాడుతూ ఇటీవల నల్లగొండ జిల్లాలో చోటు చేసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ రూప రెడ్డి హత్య ఘటనను ఖండిస్తూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ కరస్పాండెంట్స్ టీచర్స్ ఇతర సిబ్బందికి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నల్గొండ ఘటనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, భద్రత చర్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉడుత సాంబయ్య, జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు, కోశాధికారి గ్యాదంగి తిరుపతితో పాటు సభ్యులు జోసెఫ్, భానుచందర్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- సోతుకు.ప్రవీణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఆగస్టు 22 :** శనివారం రోజున జిల్లా కేంద్రంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొమురయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సొతుకు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. ఆయన సేవలు కమ్యూనిస్టు ఉద్యమానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం, సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వేముల


శ్రీకాంత్,యాదగిరి,పీక రవికాంత్,జనార్ధన్, జంపాల పవన్, నర్సయ్య, గడ్డం స్వరూప,పల్లెర్ల రజిత, మట్టి నాగమణి, వాసం రజిత,సుభద్రమ్మ,వెన్నెల, లక్ష్మి, భాగ్య, ఐలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్ల పెల్లి సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందినమాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి, శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు రంగయ్య, చందు రామ్, పోగులకొండ వేణు, సంకినేని నవీన్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, మేకల మహేష్, జగన్, గౌస్ నాయక్, ఐత రవి, పెద్దగోని జీవన్, అశోక్, ఉబ్బని కిషోర్, గారే నరేష్, ఐత జంపి, గణేష్, నేతవత్ శ్రీధర్, తాళ్లపెల్లి రమేష్, ప్రశాంత్, విజయ్, నవీన్, భూక్య శ్రీనివాస్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ

**- విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
**- ఎమ్మెల్యే జీఎస్సార్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 22 :** శనివారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విద్యార్థులకు స్వయంగా బ్యాగులు, పుస్తకాలు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేందుకు బ్యాగులు, పుస్తకాలు, బూట్లు వంటి అవసరమైన వస్తువులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత అభివృద్ధి చేసి ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు కూడా బాగుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ హైస్కూల్‌లో ఘనంగా మాక్ అసెంబ్లీ

**ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22 :** గణపురం మండలంలోని బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ హైస్కూల్‌లో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాసనసభ్యులు, మంత్రులు, స్పీకర్ తదితర పాత్రలను పోషిస్తూ ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమం ద్వారా సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లి, వాటిపై సమాధానాలు పొందే విధానాన్ని విద్యార్థులు ప్రదర్శించారు.మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహనతో పాటు మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం పెంపొందుతాయని పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## రంగాపురం గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడుగా బీసు సమ్మయ్య గౌడ్**



**కొడకండ్ల, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** రంగాపురం గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని సంఘ సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బీసు సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షునిగా నలమాస యాకన్న, ప్రధాన కార్యదర్శి కత్తి మధు, కోశాధికారి కొండ వెంకన్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గౌడ సంఘం అధ్యక్షుడి గా ఎన్నుకున్న గౌడ కులస్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, గౌడ సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. సంఘంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గౌడ సంఘం అభ్యున్నతి కోసం అందరి సహకారంతో పనిచేస్తానని సమ్మయ్య గౌడ్ తెలిపారు. సంఘ సభ్యులందరూ ఐకమత్యంతో ముందుకు సాగి గౌడ సమాజం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నస్కల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి






**వరంగల్ ఆర్డీవో సుమ**

**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** నస్కల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని వరంగల్ ఆర్డీవో టి సుమ అన్నారు. శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కొలను పల్లి, కేశవపురం, బురహాన్ పల్లె.గ్రామాలలో నస్కల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పై శనివారం గ్రామ సభ నిర్వహించి నారు ఈ కార్యక్రమానికి టి సుమ రెవిన్యూ డివిజనల్ అధికారి వరంగల్ హాజరైనారు. మరియు ఎం శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ త్రినాథ్ గ్రామ సర్పంచులు కొలనుపల్లి . వంగాల ఎల్లమ్మ, బురహాన్ పల్లి ఉమాదేవి కేశపురం సుధాకర్ మరియు మండల గిర్దావర్ చంద్రమోహన్, జి పి ఓ లు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా కంచ రాములు దీక్ష విరమణ




**జనగామ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కొండా సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచ రాములు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా శనివారం విరమించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై కూడా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ క్రమశిక్షణను ప్రతి ఒక్కరూ పాటించాలని, ముఖ్యమంత్రి, పార్టీ నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ కంచ రాములు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజల్లో గుర్తింపు పొందాలని కోరుకుంటారని, అయితే బాధ్యతారహితంగా, విచక్షణ లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చవాకులు పేల్చితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎంత ఉందో, క్రమశిక్షణ కూడా అంతే ఉంటుందని డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అన్నారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలో కంచ రాములు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. కంచ రాములు మాట్లాడుతూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత గత కొంతకాలంగా ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. తండ్రి వయసున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధించిందన్నారు. కొండా సుస్మితను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యవహారశైలిపై కూడా కంచ రాములు తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ నాయకులతో సమన్వయం లేకుండా ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇతర నియోజకవర్గాల్లో జోక్యం చేసుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొండా మురళిపై గతంలో కేసులు లేవా అని ప్రశ్నించిన కంచ రాములు, అలాంటి పరిస్థితుల్లో వారికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శిస్తూ జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి, కొడవటూరు, సిద్ధులగుట్ట ఆలయాల్లో చైర్మన్ పదవులను రెడ్డి సామాజిక వర్గానికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై గాంధీభవన్‌తో పాటు అనేక జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ప్రశ్నించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే పార్టీ పదవులతో సంబంధం లేకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజిద్ అప్సర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకింది మల్లేష్, జాయ మల్లేష్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, మేకల సమ్మయ్య, మోతె మల్లేశం, అజారుద్దీన్, గంధమల్ల కమలాకర్, మణి, పోతర్ల ఉప్పలయ్య యాదవ్, నోముల సోమయ్య, బోరెల్లి సిద్ధులు, బాల్దే శ్రీశైలం, అలీమొద్దీన్, మంగ లక్ష్మణ్, అల్వాల రమేష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి పబ్లిక్ స్కూల్లో బోనాల పండుగ వేడుకలు

**కరరెస్పాండెంట్ రవిచంద్ర**



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శనివారం అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి. రవిచందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం అయిన బోనాల పండుగ విశిష్టత గురించి, తెలంగాణ సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా బోనాల వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటేష్, యు.రిత్విక్, డి.రిత్విక్- పోతురాజుల వేషధారణలో, జె.వికిందర్- పులి వేషధారణలో, ఏం.వర్షిత- అమ్మవారి వేషధారణలో, డప్పు చప్పుళ్లలో, పోతురాజుల విన్యాసాలతో, విద్యార్థులు మేఘన, యు.మనుశ్రీ, కే.రియాన్సిక, యష్వవర్ధన, శ్రణవి, నక్షత్ర, వేదశ్రీ, రిషిక, తేజశ్రీ, రాజేశ్వరి, నిత్యశ్రీ, నిహాన్సిక,రుచిత శ్రీ, నిక్షిత, హర్షిని, దీపిక సంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో అమ్మవారికి సకాలంలో వర్షాలు పడి పంటలు పండాలని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమారాణి ఉపాధ్యాయులు జ్యోతి ,స్రవంతి, స్వర్ణలత, అన్నపూర్ణ, శ్వేత, రవళి పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారం రోజు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 720 మంది విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనిలో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ పదవి కోసం 5 విద్యార్థులు పోటీలో నిలువగా పదవ తరగతి విద్యార్థి జీ. అశ్విత్ తమ సమీప అభ్యర్థి రాహుల్ పై కేవలం రెండు ఓట్ల ఆదిత్యంతో విజయం పొందారు. అలాగే అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ విభాగంలో ఐదు మంది విద్యార్థులు పోటీలో నిలువగా పదవ తరగతి విద్యార్థిని సిహెచ్. ఆమని తమ సమీప విద్యార్థిని సుస్మిత పై 70 ఓట్ల ఆదిత్యంతో విజయం సాధించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ పాల్గొని విజేతలను అభినందించి వారిచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు అనేది తమ బాధ్యతగా భావించి దేశాభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఏఐ సెంటర్ కోఆర్డినేటర్ దేసు సతీష్ కుమార్**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 22 :** వివిధ కారణాల వల్ల చదువుకు దూరమైన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం మండల ఏఐ సెంటర్ కోఆర్డినేటర్ దేసు సతీష్ కుమార్ కోరారు. చదువు మధ్యలో నిలిపివేసిన వారు తిరిగి విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి ఓపెన్ స్కూల్ ఒక చక్కటి వేదికని ఆయన పేర్కొన్నారు. విద్యాభ్యాసానికి వయస్సు, పరిస్థితులు అడ్డంకి కారాదని, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ?ఓపెన్ టెన్త్‌లో చేరాలనుకునే వారు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో పాటు నిర్ణీత ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్ కోసం పదో తరగతి మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సెంటర్‌లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దోమల నివారణ - ఆరోగ్యకరమైన జంగాలపల్లి మన లక్ష్యం

**- జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్**



**ములుగు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** దోమల నివారణ , ఆరోగ్యకరమైన జంగాలపల్లి మన లక్ష్యం అని జంగాలపల్లి సర్పంచ్ ముడతనపల్లి మోహన్ అన్నారు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దోమల నివారణకు నూతన ఫాగింగ్ మిషన్‌ను కొనుగోలు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామపంచాయతీ సిబ్బందితో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆయన అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం , పరిశుభ్రమైన వాతావరణం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిరంతరం చర్యలు చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల మానసబికిషోర్, 10వ వార్డు సభ్యులు జున్నుతుల సుమన్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెజోల కంపెనీలో రియాక్టర్ పేలి కార్మికులకు తీవ్ర గాయాలు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని ధోతిగూడెం–అంతమ్మగూడెం ప్రాంతంలో ఉన్న హెజోల కంపెనీలో శుక్రవారం రాత్రి సమయంలో రియాక్టర్ పేలడంతో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ







ఘటనలో సుమారు పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. పేలుడు ధాటికి కంపెనీ పరిసరాల్లో ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు.
పేలుడుకు గల కారణాలు, గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## సేవా కార్యక్రమాలతో చిరంజీవి జన్మదిన వేడుకలు

గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):
మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో మెగా అభిమా నుల ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మం నిర్వహించారు.గోలి హుస్సే న్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో విద్యార్థులకు నోటు




పుస్త కాలు,పెన్నులు,పలకలు,ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్, చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకు ని కోట్లాది మంది అభిమా నుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచార ని అన్నారు.సినిమాల్లోనే కాకుం డా సేవా కార్యక్రమాల ద్వారా కూడా చిరంజీవి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలు,విద్యా ర్థులకు అండగా నిలవడం ద్వారా అభిమానాన్ని సేవా రూపంలో చాటుకుంటున్నామని తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.చిరం జీవి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగి స్తామని కొండ సైదులు గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అభి మాన సంఘం గౌరవ అధ్యక్షుడు తోడేటి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ యడవెల్లి కమల మ్మ ఉపేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నా రు.

## మాక్ అసెంబ్లీతో ప్రజాస్వామ్యంపై అవగాహన

గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థు లకు ప్రజాస్వామ్య వ్యవస్థ,శాసనసభ విధులు,ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యేలు, స్పీకర్



తదితర పాత్రలను పోషిస్తూ అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను ప్రస్తావించడం,వాటిపై చర్చించడం,ప్రశ్నలు అడగడం,సమాధా నాలు ఇవ్వడం వంటి అంశాలను విద్యా ర్థులు ఆసక్తికరంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలతో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసనసభ విధులు,ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అవగాహన పెరుగుతుంద న్నారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణా లు,మాట్లాడే నైపుణ్యం,సమయస్ఫూర్తి పెంపొందడంతో పాటు భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేం దుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకి రెడ్డి,బుర్ర వెంకటేశ్వర్లు,నరసింహారావు, పీఈటీ ప్రదీప్,కల్పన,శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి బీజేపీ పరామర్శ

శాలిగౌరారం, ఆగస్టు 22: ప్రజా జ్యోతి:
నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరిక కొండారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపెల్లి నరసింహ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాచర్ల శంబులు, బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు, సీనియర్ నాయకులు యమగాని వీరేందర్, తాడోజు ఈశ్వరాచారి, దేవరకొండ అల్లయ్య, దేవరకొండ రవికుమార్, మేడిపల్లి సత్తయ్య, దోరపల్లి రవి, నరసింహ బాల్యమిత్రుడు పెరుమాండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సిబ్బంది లేరు.. సొంత భవనం లేదు.. ఇదీ రావులపల్లి పీహెచ్‌సీ దుస్థితి!

### డాక్టర్ ఒక్కరే.. ఖాళీ పోస్టులు ఎన్నో..
### సొంత భవనం లేక వెంపటి పల్లె దావఖానలోనే సేవలు
### రోగుల గోడు పట్టించుకునే దెవరు?

తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత తీవ్ర సమస్యగా మారుతోంది. తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండటంతో వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సొంత భవనం లేక.. వెంపటి పల్లె దావఖానలో సేవలు:**
రావులపల్లి పీహెచ్‌సీకి సరైన భవనం లేకపోవడంతో ప్రస్తుతం వెంపటి గ్రామంలోని పల్లె దావఖానలో వైద్య సేవలు కొనసాగుతున్నాయి. దీంతో పరిమిత వసతుల మధ్యనే వైద్య సేవలు




అందించాల్సిన పరిస్థితి నెలకొంది.

**పోస్టులు ఖాళీ.. సేవలకు ఆటంకం:**
పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్క రెగ్యులర్ వైద్యుడు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్, యూడీసీ, జూనియర్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, ఏఎన్ఎం వంటి కీలక సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమాచారం. వెంపటి పల్లె దావఖానలో ఎంఎల్‌హెచ్‌పీ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**రెండు సబ్ సెంటర్లలోనూ ఎంఎల్‌హెచ్‌పీలు కరువు:**
మండల పరిధిలో మొత్తం ఏడు పల్లె సబ్ సెంటర్లు ఉండగా, వాటిలో ఐదు సబ్ సెంటర్లలో ఎంఎల్‌హెచ్‌పీలు పనిచేస్తున్నారు. మరో రెండు సబ్ సెంటర్లలో ఎంఎల్‌హెచ్‌పీలు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

**ప్రభుత్వం దృష్టి సారించాలి:**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలకు పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లే ప్రధాన ఆధారమని, అలాంటి చోట్లే సిబ్బంది కొరత ఉంటే ప్రజలకు వైద్యం ఎలా అందుతుందని రోగులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే సామెల్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రావులపల్లి పీహెచ్‌సీ పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని నియమించి, పీహెచ్‌సీకి శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా భద్రతే లక్ష్యం.. తుంగతుర్తిలో కమ్యూనిటీ పోలీసింగ్

### తుంగతుర్తి లో పోలీసుల విస్తృత తనిఖీలు
### 74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్

తుంగతుర్తి, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):
ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత భరోసా కల్పించడంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని






నిర్వహించారు. ఇందులో భాగంగా తుంగతుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో నిబంధనలు పాటించని 74 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా నాగారం సీఐ నాగేశ్వరావు మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రతి నెలా ఒక ప్రాంతంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు పోలీసులపై నమ్మకం, భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడటం వల్ల విలువైన సమయాన్ని కోల్పోవడంతో పాటు భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే ఓటీపీలు, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.
శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు, వెంకట్ రెడ్డి, మధు, తో పాటు నలుగురు ఏఎస్ఐలు, పది మంది హెడ్ కానిస్టేబుళ్లు, 40 మంది కానిస్టేబుళ్లు, 13 మంది స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## చెరువులు నింపకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది

### మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శలు

నకిరేకల్, ఆగస్టు 22: ప్రజా జ్యోతి :
నకిరేకల్ పట్టణంలోని పెద్ద చెరువును టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం చెరువులను నింపడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. నాగార్జున సాగర్‌లోకి నీరు వస్తున్నప్పటికీ రైతులకు, చెరువులకు నీటిని





అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో సాగర్ ఎడమ కాలువల ద్వారా రైతులకు నీరు అందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని చెరువులను ఎండబెట్టి మట్టి తరలింపునకు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాగునీటి సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటి సమీపంలోని పెద్ద చెరువు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన లింగయ్య, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కోసం గతంలో తాము చేసిన పోరాటాన్ని ప్రస్తావించారు. రైతులకు సాగునీరు అందించి చెరువులను నింపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నీటి సంరక్షణే రైతుకు రక్షణ

గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):
నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ కందుల మంగ మ్మ కోటిరెడ్డి అన్నారు.మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో రైతు కేతిరెడ్డి కనకమ్మ,వీరారెడ్డి పొలంలో నూతన పామ్‌పాండ్ నిర్మాణ పనులను శని వారం ఎంపీడీవో సరోజ కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "నీటి సంరక్షణే రైతుకు రక్షణ"అని అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండటం, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాల కోసం నీటిని నిల్వ చేసుకోవ డం ఎంతో కీలకమన్నారు.వర్షం కురిసిన ప్పుడు వృథాగా వెళ్లే నీటిని పామ్‌పాండ్ల ద్వారా ఒడిసిపట్టి నిల్వ చేసుకుంటే, ఎండాకాలంలోనూ పంటలకు నీటిని అందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి రైతు నీటి పొదుపుపై దృష్టి సారించి పామ్‌పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించుకోవాలని సర్పంచ్ సూచించారు.నీటి లభ్యతను పెంచుకో వడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా పామ్‌పాండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని



కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేష్,టీఎ శిరీష,పంచాయతీ కార్యదర్శి నరేష్,ఫీల్డ్ అసిస్టెంట్ వీరారెడ్డి వార్డు సభ్యుడు శోభన్‌బాబు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం..!

### యాద్గార్ పల్లి స్కూల్లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ):
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,బలోపేతానికి దాతల సహకారం





అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి (ఆర్వో)ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన సురక్షితమైన తాగు నీటిని అందించే ఉద్దేశంతో గ్రామానికి చెందిన గార్లపాటి శేఖర్ రెడ్డి,తమ వారైన గార్లపాటి రాఘవరెడ్డి, గార్లపాటి కరుణాకర్ రెడ్డి, కంచర్ల లక్ష్మి ల జ్ఞాపకార్థం పాఠశాలకు ఆర్వో ప్లాంటును, విద్యార్థులకు బాటిళ్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తమ ఊరి పాఠశాల అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో, విద్యార్థుల ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ముందుకు రావడం ఆదర్శప్రాయం అన్నారు.ఇదే స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు ముందుకు వచ్చి ప్రభుత్వం అందించే పథకాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థు లను అడిగి తెలుసు కున్నారు.వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లావూరి బాలు, అధ్యాపక బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):
ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు



మేకల జయమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వెంపటిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లింగమూర్తికి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల అవుతున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, చిత్తలూరి రామ, యాకలక్ష్మి , లీలారాణి, షమీనా, ఎలగందుల రామ, సుజాత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షు డిగా శ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి,ఆగస్టు 22(ప్రజా జ్యోతి):
బీజేపీ సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా జనిగల శ్రీనివాస్‌గౌడ్ నియమితు లయ్యారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర



రావు ఆధ్వర్యంలో,రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి సహకారంతో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కట్టుకోజు నాగేంద్రచారి ఆధ్వ ర్యంలో ఈ నియామకం జరిగిం ది.ఈ సందర్భంగా జనిగల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో కీలక బాధ్యత లు అప్పగించిన రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో బీజేపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తాన న్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో,ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

### గన్నారంలో ఘనంగా రాజా

## బహదూర్ వెంకట్రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 22** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం పెద్ద మనుషులు మల్లేష్ రెడ్డి కుంట జీవన్ రెడ్డి కుంట నర్సారెడ్డి కుంట రాజు ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు జరుపుకున్నారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను స్మరించుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులు మల్లేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ధైర్యవంతుడైన వ్యక్తి అని, సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాంటి మహనీయుడి జయంతి వేడుకలను



నిర్వహించుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డిగ్రామానికి చెందిన రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్లాట్‌ను కబ్జా చేసేందుకు

## ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేసిన నిసర్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఆగస్టు. 22** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన ఎస్కే నిసర్ తన ప్లాట్‌ను కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు డిచ్‌పల్లి తహసీల్దార్ (ఎమ్మార్వో), డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసి రక్షణ కల్పించాలని కోరారు. ఎస్కే నిసర్ తెలిపిన వివరాల ప్రకారం.. తన తండ్రి పేరు బాబు అని, గత పదేళ్లుగా జీవనోపాధి కోసం విదేశాల్లో ఉన్నానని తెలిపారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన అనంతరం 2015లో పోలీస్ క్యాంప్ సమీపంలో ప్లాట్‌ను కొనుగోలు చేసి, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొందరు వ్యక్తులు తన ప్లాట్‌ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమకు ప్రభుత్వ అండ ఉందంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, పోలీసుల సహకారంతో వచ్చి తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించినప్పటికీ తమకు తగిన సహకారం లభించలేదని తెలిపారు. తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, కుటుంబ భద్రతతో పాటు తమ ప్లాట్‌ను కాపాడుకునేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని నిసర్ విజ్ఞప్తి చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మైనార్టీ జనరల్ సెక్రెటరీగా కొనసాగుతున్నప్పటికీ తనపై బెదిరింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. తన ప్లాట్‌ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమకు రక్షణ కల్పించడంతో పాటు ప్లాట్‌పై తమ హక్కులను కాపాడేందుకు సహకరించాలని డిచ్‌పల్లి ఎమ్మార్వో, సబ్ఇన్‌స్పెక్టర్‌ను ఎస్కే నిసర్ కోరారు.

## రూపారెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**కోటగిరి, ఆగస్టు 22, ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపరెడ్డిని దారుణంగా హత్య చేసిన ఘటనలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో శ్రీ వేద పాఠశాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. పాఠశాల నుంచి





అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులను హత్య చేయడం బాధాకరం అన్నారు తల్లిదండ్రులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలి అన్నారు విద్యార్థులను దండించడం వల్ల ఉపాధ్యాయుల పై కక్షను పెంచుకొని ఇలాంటి పనులు చేపట్టడం బాధాకరం అన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వేచ్ఛని ఇవ్వడంతో పాటు క్రమశిక్షణ విషయంలో సహకరించాలి అని కోరారు ప్రైవేటు బడులకు ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతోపాటు చట్టం తీసుకొని రావాలి అని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం సాయి పవన్, సాయినాథ్, నాగరాజు, రాము, రమేష్, భీమ్రావు నఫీజ్బం, చంద్రకళ, సంగీత, పూజ, సుప్రియ, గంగాసాగరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### తిరుమన్‌పల్లిలో మహిళా భవనానికి

## రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 22** ఇందల్వాయి: మండల కేంద్రంలోని తిరుమన్‌పల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు మండల అధ్యక్షుడు చింతల కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ చింతల దాస్ పాల్గొని భవన నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు అఖిల మాట్లాడుతూ మహిళా భవనం మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, పంచాయతీ సెక్రెటరీ కార్యదర్శి అనిత కోశాధికారి బి లక్ష్మి సి ఏ కవిత.వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా బాహు సాఠే జయంతి వేడుకలు..!





**డోంగ్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ (వాడి) గ్రామంలో లోక్ సాహిర్ అన్నా భావు సాఠే జయంతి ని గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జయంతి సందర్భంగా అన్నా బాహు సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, మాట్లాడుతూ..ఆధిపత్య వర్గాల ధోరణితో బహుజనుల ను విద్యకు దూ రం చేసిందన్నారు.అయి నప్పటికీ జ్యోతి బాపూలే,బీ ఆర్.డాక్టర్ అంబేద్కర్ వంటి ఎందరో మహానీయులు విద్యావంతులుగా మారి సమాజానికి వెలుగులు పంచారన్నారు. వారిలో అన్నా బాహు సాఠే ఒకరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శివ రెడ్డి,ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ సోషల్

## ఆడిట్ వాయిదా: ఎంపీడీఓ

**డోంగ్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండల కేంద్రంలో శనివారం జరగాల్సిన ఉపాధి హామీ పథకం 17వ ప్రజా వేదిక కార్యక్రమం వాయిదా పడినట్లు మండల ఎంపీడీఓ సాయిలు ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. 2025-26 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల సోషల్ ఆడిట్ కు గ్రామీణ అభివృద్ధి పిడి అనివార్య కారణాలతో హాజరు కాలేకపోయారు. ఈ మేరకు వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తదుపరి ప్రజా వేదిక కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తామ నే త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు.





## అమీన్‌పూర్‌ను అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన
- కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**అమీన్ పూర్ (ప్రజాజ్యోతి)** అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి ఆదర్శ ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శనివారం రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పీఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్, సాయిరామ్ ఎన్‌క్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మొత్తం రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అమీన్ పూర్ లో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు కూడా మంచినీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులను ఆక్రమణల నుంచి కాపాడుతూ పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్ లు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లు ఏర్పాటుపై దృష్టి సారించామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, పనుల నాణ్యతను పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, డీఈ వెంకటరమణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన కల్వర్టు.. అడ్డుగా కర్రలు

**కల్హేర్. 22.ఆగస్టు. ప్రజా జ్యోతి.** కల్హేర్: తుకారాం తండా సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న కల్వర్టు తీవ్రంగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు, బాటసారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలను నివారించేందుకు స్థానిక రైతులు ముందుజాగ్రత్తగా కల్వర్టు వద్ద కర్రలను అడ్డుగా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ మార్గంలో ప్రయాణించే వారికి కల్వర్టు కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. కల్వర్టు దెబ్బతిని చాలా కాలం గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.



## డిజిటల్ పంటల నమోదులో కీలక మార్పులు

**రాయికోడ్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** ప్రస్తుత వానాకాలం--2026 సీజన్ నుంచి డిజిటల్ పంటల నమోదు (డీసీఎస్) ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.ఇకపై ప్రైవేట్ సర్వేయర్ల ద్వారా క్షేత్రస్థాయిలో పంటల వివరాలను నమోదు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సారిక తెలిపారు.

**సర్వే నంబర్, సబ్ డివిజన్ వారీగా నమోదు**

ప్రైవేట్ సర్వేయర్లు రైతుల పొలాలను స్వయంగా సందర్శించి ప్రతి సర్వే నంబర్,సబ్ డివిజన్ వారీగా వాస్తవంగా సాగులో ఉన్న పంట వివరాలను నమోదు చేస్తారు.పంటకు సంబంధించిన ఫొటోలను సైతం తీసి డిజిటల్ విధానంలో అప్‌లోడ్ చేయనున్నారు.

**క్షేత్రస్థాయిలో ఉన్న పంటకే ప్రాధాన్యం**

గతంలో ఏఈఓ లు అందించే పంటల వివరాల ఆధారంగా నమోదు జరిగితే,ఇకపై క్షేత్రస్థాయిలో ప్రైవేట్ సర్వేయర్లు నమోదు చేసిన వివరాలనే అధికారికంగా పరిగణనలోకి తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.పొలంలో పత్తి సాగు చేస్తే పత్తి, వరి సాగు చేస్తే వరి,కంది,పెసర,మినుము తదితర ఏ పంట ఉన్నా అదే పంటను నమోదు చేయనున్నారు.



**పంటల కొనుగోళ్లలో డీసీఎస్ వివరాలే కీలకం**

ప్రస్తుత వానాకాలం--2026 నుంచి డీసీఎస్ లో నమోదు చేసిన పంటల వివరాలను మార్కెటింగ్ శాఖకు అందించనున్నారు.పంటల కొనుగోలు ప్రక్రియలో ఈ వివరాలకు ప్రాధాన్యత ఉండనున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**రైతులు సహకరించాలి**

ప్రైవేట్ సర్వేయర్లు పొలాలకు వచ్చినప్పుడు రైతులు తమ పొలంలో వాస్తవంగా సాగు చేస్తున్న పంట వివరాలను స్పష్టంగా తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి సారిక కోరారు.ఒక పంట సాగు చేసి మరొక పంట పేరును నమోదు చేయించడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం చేయకూడదని సూచించారు.డిజిటల్ పంటల నమోదులో సరైన వివరాలు నమోదు చేయించుకోవడం ద్వారా భవిష్యత్‌లో పంటల కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని తెలిపారు. మండలంలోని రైతులందరూ ప్రైవేట్ సర్వేయర్లకు సహకరించి,తమ పొలాల్లో వాస్తవంగా సాగులో ఉన్న పంటనే డీసీఎస్ లో నమోదు చేయించుకోవాలని సారిక విజ్ఞప్తి చేశారు.

## అబద్ధపు కేసులపై జాతీయ సదస్సు

- గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఆధ్వర్యంలో రెండు రోజుల చర్చా వేదిక

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** అబద్ధపు కేసుల భావన, వాటి చుట్టూ నెలకొన్న న్యాయ, సామాజిక, దర్యాప్తు సంబంధిత సంక్లిష్టతలను విమర్శనాత్మకంగా పరిశీలించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కెఎస్‌పీపీ) రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది. ఆగస్టు 21, 22 తేదీల్లో యుగాంతర్, ఐఐఐటీ హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త సహకారంతో ఈ సదస్సు జరిగింది. భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, మజ్లిస్ సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. గృహ హింస, లింగ సమానత్వం వంటి అంశాల్లో తప్పుడు కేసుల భావన చుట్టూ ఉన్న ఆందోళనలను ఆమె ప్రస్తావించారు. సదస్సులో వివాహ చట్టం, పోక్సో, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, అఘాయిత్యాల నిరోధక చట్టం, గృహ హింస చట్టాల్లో తప్పుడు కేసులపై ఉన్న సమాచారం, ప్రచార కథనాలను పరిశోధకులు విశ్లేషించారు. పోలీసు ఫిర్యాదుల అనుభావికత, తప్పుడు కేసులపై ప్రజా చర్చ తదితర అంశాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. జస్టిస్ ముక్తా గుప్తా ప్రత్యేక సమావేశంలో పాల్గొని న్యాయపరమైన దృక్పథాన్ని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. తొలుత డాక్టర్ వసుధా కట్జు స్వాగతం పలకగా, కెఎస్‌పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. గాయత్రి కెఝెవత్ వందన సమర్పణ చేశారు.







# రోస్టర్ పాయింట్ సవరించాలి



మెదక్ (ప్రజాజ్యోతి) రామయంపేట్ టౌన్ మాలల రోస్టర్ ప్యాంట్స్ సవరించాలని సెప్టెంబర్ 7న చలో మెదక్ కలెక్టరేట్కు తరలి రండి అని ఎం సి ఎఫ్ రాష్ట్ర నాయకులు పి శంకర్ విద్యా ఉద్యోగ నియామకాల్లో అమలు చేస్తున్నాం మాలల రోస్టర్ పాయింట్లను సవరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న మెదక్ కార్యాలయాన్ని ముట్టడించాలని మాలల రాష్ట్ర కో ఆర్డినేటర్ ఫోరం పిలుపు మేరకు. శనివారం నాడు రామయంపేట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో వద్ద చలో మెదక్ కలెక్టరేట్ కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా ఎంసీఎఫ్ రాష్ట్ర నాయకులు పి శంకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తర్వాత అమలు చేస్తున్న రోస్టర్ పాయింట్ల వల్ల మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు మాల రోస్టర్ పాయింట్ లు 22 కేటాయించడం వల్ల జిల్లా స్థాయిలో ఒక్క ఉద్యోగం కూడా రావడం లేదన్నారు మాలల రోసరు పాయింట్లను సవరిశీచడం ద్వారా మాలలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రోస్టర్ పాయింట్ 22 నుండి 12 కు సవరించాలని కోరారు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సెప్టెంబర్ 7వ తేదీ మెదక్ జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తున్నామని తెలిపారు. చలో మెదక్ కలెక్టరేట్ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ఎం సి ఎఫ్ జిల్లా నాయకులు సిద్ధిరాములు ఎల్లం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శాంతమ్మ కుటుంబానికి
# కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సాయం



మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ పట్టణంలోని దాయరావీధి 17వ వార్డుకు చెందిన రామస్వామి శాంతమ్మ మృతి చెందిన విషయం మదూరి చంద్రమోహన్ గౌడ్ ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన తరపున వారి కుటుంబానికి నాయకుల ద్వారా రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ గౌడ్, తలారి సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు

- గౌరవెల్లి పూర్తి చేసి ప్రతి గ్రామానికి సాగునీరు
- 'పల్లె పల్లెకు పొన్నం అన్న' కార్యక్రమములో మంత్రి



హుస్నాబాద్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అక్కన్నపేట మండలం పెద్దతండాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. 2.05 కోట్లతో పెద్దతండా--అవ్వకుంట బీటీ రోడ్డుకు



శంకుస్థాపన చేసి, 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామంలో పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రైతు భరోసా, రేషన్ కార్డులు తదితర పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ఇప్పటివరకు గ్రామంలో సుమారు రూ.3.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఆయిల్‌పామ్ సాగుతో అదనపు ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అర్హులు ఈ నెల 31లోగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామస్థులు ప్రస్తావించిన తాగునీరు, రోడ్లు, పంచాయతీ భవనం, అంగన్వాడీ, గ్రంథాలయం, క్రీడా సామగ్రి తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని




తగ్గించేందుకు పెద్దతండాలో 300 స్టీల్ బ్యాంక్ కిట్లు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ మధుసూదన్, సర్పంచ్ గూగులోతు తిరుపతి నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లకు చెక్

- రోలర్‌తో ధ్వంసం



సిద్దిపేట, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన మాడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. తనిఖీల్లో సీజ్ చేసిన సైలెన్సర్లను బీజేఆర్ చౌరస్తా నుంచి బస్‌స్టాండ్ వైపు సుమారు 200 మీటర్ల మేర రోడ్డుపై రోలర్‌తో తొక్కించి ధ్వంసం



చేశారు. మాడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంతో అధిక శబ్దం వెలువడి ప్రజలకు ఇబ్బందులు కలగడంతోపాటు రహదారి భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై తనిఖీలు, చర్యలు కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆమె కోరారు.

# మెదక్ జిల్లా పోలీసులకు సిపిఆర్ శిక్షణ తరగతులు






మెదక్ (ప్రజాజ్యోతి) అత్యవసర సమయంలో సిపిఆర్ ఎంతో కీలకమని ప్రతి పోలీస్ సిబ్బంది కి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అందించే సిపిఆర్ చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని పోలీస్ అధికారులు సిబ్బందికి సూచించారు. పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తారని ప్రమాదాలు గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సంఘటన స్థలానికి ముందుగా చేరుకునే అవకాశం పోలీసులకే



ఎక్కువగా ఉంటుందని తెలిపారు యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం పెరేడ్ గ్రౌండ్లో లో పోలీసులు అధికారులుకు సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. అత్యవసర సమయాల్లో సిపిఆర్ ని ఎప్పుడు ఎలా చేయాలని అంశాలను వైద్య నిపుణులు ప్రాక్టికల్ గా చేసి చూపించారు సిపిఆర్ చేసే విధానము తీసుకోవలసిన జాగ్రత్తలు డెమో ద్వారా వివరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుండెపోటు లేదా ఇతర కారణాలతో వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి శ్వాస తీసుకొని పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆసుపత్రికి తరలించే లోపు సిపిఆర్ అందించడం ఎంతో కీలకమన్నారు సకాలంలో ఎవరైనా ఈ విధంగా సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉ ంటుందని సిపిఆర్ ఎప్పుడు ఎక్కడ అవసరం వస్తుందో చెప్పలేమని అందుకే ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది తప్పనిసరిగా సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ఎక్కడైనా అత్యవసర



పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించి బాధితుడికి అవసరమైన ప్రాథమిక ప్రాణ రక్షణ చర్యలు చేపట్టాలా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పోలీస్ లు తమ కుటుంబ సభ్యులు స్నేహితులు ప్రజలకు కూడా సిపిఆర్ ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎస్పీ కోరారు ఒక వ్యక్తి ప్రాణాపాయంగా ఉన్నప్పుడు సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడగలిగితే అంతకంటే గొప్ప సేవ మరొకటి ఉండదని ఈ శిక్షణ కేవలం కార్యక్రమానికి పరిమితం చేయకుండా




అవసరమైన సమయాల్లో ఆచరణ పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్ మెదక్ టౌన్ సిఐ మహేష్ ఆర్ఐలు శైలజ రామకృష్ణ ఎస్సైలు పోలీస్ సిబ్బంది యూత్ ఫర్ సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పీహెచ్‌సీ సేవలపై డీఎంహెచ్‌ఓ సమీక్ష

- సిబ్బంది పెంపు, ఆధునిక వైద్య సేవలకు శ్రీకారం
- త్వరలో ఎక్స్‌రే-స్కానింగ్ సేవలు
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 22: వెల్దుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో కొనసాగుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్యం, సిబ్బంది పనితీరు, మందుల లభ్యత, వైద్య పరికరాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన అధికారులు.. రోగులకు అందుతున్న సేవలపై







ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్యం అందేలా చూడాలని, అవసరమైన మందులు, వైద్య సదుపాయాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

**సిబ్బంది కొరత త్వరలో పరిష్కారం**

వెల్దుర్తి పీహెచ్‌సీలో సిబ్బంది కొరత ఉన్న అంశం తమ దృష్టికి వచ్చిందని డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. అవసరమైన సిబ్బందిని త్వరలోనే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సిబ్బంది బలోపేతంతో పీహెచ్‌సీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

**దీర్ఘకాలిక వ్యాధులపై ప్రత్యేక నజర్**

హైపర్‌టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందుల వినియోగం, ఆహార నియమాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**డెంగ్యూ, మలేరియాపై అప్రమత్తత**

వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాల ద్వారా సేవలు విస్తరించి, అనుమానిత కేసులను త్వరగా గుర్తించి పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**త్వరలో మొబైల్ ఎక్స్‌రే, స్కానింగ్ సేవలు**

వెల్దుర్తి పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలకు మరింత మెరుగైన వైద్య పరీక్షలు అందించేందుకు త్వరలోనే మొబైల్ ఎక్స్‌రే, స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రకటించారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అవసరమైన వైద్య పరీక్షలు పొందే అవకాశం ప్రజలకు కలగనుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయడమే లక్ష్యంగా పీహెచ్‌సీని మరింత బలోపేతం చేస్తామని జిల్లా వైద్యాధికారి స్పష్టం చేశారు. అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలను సమకూర్చి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఇన్‌చార్జి డాక్టర్ అనిల్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వారి కళ్యాణానికి వేళాయె..!

- నేడే స్వామివారి కల్యాణం
- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ
- డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా ఊరేగింపు
- స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య
- ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీధర్, చింతరాజు గుప్తా వెల్లడి,

దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) కలియుగ వైకుంఠ దేవాలయంగా, దుబ్బాక ప్రాంత ప్రజలకు సాక్షాత్తు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనమిస్తున్న ఆలయంలో అంగరంగ వైభవంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు దుబ్బాక పట్టణంలో కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం నిత్య హోమం, పద్మశాలి సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కి పట్టు వస్త్రాలతో ఎదుర్కోలు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా










నిర్వహించారు . స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు .స్వామివారికి మొదటి రోజు యాదవులు పట్టు వస్త్రాలు పూలు పండ్లు సమర్పించగా , మూడవ రోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దుబ్బాక పట్టణ స్వర్ణకార సంఘం , పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం గాలయ్య ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అమ్మవారికి పుస్తే మట్టెలు పూలు పళ్ళు దుబ్బాక పురవీధుల గుండా సన్నాయి మేళాలతో డోలు సప్పులతో ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్ చింత రాజులు మాట్లాడుతూ... దుబ్బాకలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు కుల సంఘాలు కుటుంబ సమేతంగా పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉ ందన్నారు. నేడు పద్మశాలి సంఘం, స్వర్ణకార సంఘం, ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించడం చాలా సంతోషకరంగా ఉ ందన్నారు. స్వామివారికి కళ్యాణం కు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్షులు జింధం గాలయ్య మాట్లాడుతూ... ఇట్టి బృహత్తర అవకాశం ఇచ్చిన ఆలయ కమిటీ చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాలాజీ ఆలయంలో పంచమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్ల శ్రీనివాస్, రొట్టె రాజమౌళి , చింత నాగేందర్ , బొమ్మెర నాగభూషణం, పద్మశాలి సంఘ సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.



## జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి

- పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు
- పాలిటెక్నిక్ విద్యను గతంలో మాదిరిగానే టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలో కొనసాగించాలి
- పాలిటెక్నిక్ విద్య పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు మార్గం
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్



**కోడంగల్ ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలో కి నెట్టేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను ఎలాంటి అలసత్వం లేకుండా తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు కోడంగల్ మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను గతంలో మాదిరిగానే టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్య పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యతోపాటు ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలకు బలమైన మార్గమని అన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు అధ్యాపకులు,విద్యారంగా నిపుణులతో చర్చలు జరుపుకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు.విద్యాశాఖ బాధ్యతల నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు ఇకనైనా విద్యార్థుల ఆందోళనలను గుర్తించి విద్యావేత్తలు,నిపుణుల సలహాలు తీసుకుని జీవో నెంబర్ 97 ను వెంటనే ఉపసంహరించుకోవాలి, జీవో నెంబర్ 97 ను తక్షణమే ఉపసంహరించుకోకపోతే పాలిటెక్నిక్ విద్యార్థులు న్యాయబద్ధంగా నిర్వహించే ప్రతి ప్రజాస్వామ్య ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారితో కలిసి ఉద్యమిస్తాం!

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక యువకులు విద్యా సామాగ్రి పంపిణీ

- విద్యార్థులకు అన్ని విధాల సహకరిస్తాం
- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ అభిమానులు




**తాండూరు ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక యువకులు గ్రామ పెద్దలు స్థానిక పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రిని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలం లోని చంద్రవంచ, చిట్టిగణపూర్ ప్రాథమిక పాఠశాలలు, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు శనివారం రోజు విద్య సామాగ్రి కిట్లు పండ్లను పంపిణీ చేశామని స్థానిక గ్రామ పెద్దలు యువకులు చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివారం రోజు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ జన్మదిన వేడుకలు ఉన్నందున ఒకరోజు ముందుగానే విద్యార్థులకు విద్యా సామగ్రి కిట్లు, పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని స్థానికులు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, చంద్రవంచ గ్రామ పెద్దలు పటేల్ జగదీశ్వర్,ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్,వెంకట్ రాములు గౌడ్,యువ నాయకులు కుర్వ నర్సిములు, కుర్వ మల్లేష్, తుల్జప్ప, ఈడిగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల 4వ వార్షికోత్సవ వేడుకలు

అతిథిలుగా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు



**ఉప్పల్, ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి):** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 4వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.ఈ సందర్భం గా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చంద్రారెడ్డి కి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కొల్తూరి సాయి, దేవరాజు,భాను, కృష్ణ శేఖర్, రాజు, మధుకర్ రెడ్డి, సంగమేష్, శ్రవణ్ రెడ్డి, రమ భక్తులు, స్థానిక నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డ డివిజన్‌లో బాగా దెబ్బతిన్న సేవరేజ్ మ్యాన్ హోల్‌లను పునర్ నిర్మించాలి

- రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్
- సీవరేజ్ మ్యాన్ హోల్ ఎక్కడ దెబ్బతిన్న నాకు తెలియపరచండి
- మాజీ కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** బీరప్ప గడ్డ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సీవరేజ్ మ్యాన్ హోల్స్ బాగా దెబ్బతిన్నాయని దానివల్ల వర్షపు నీరు మ్యాన్ హోల్ లోకి చేరి సీవరేజ్ ఓవర్ ఫ్లోకి కారణం అవుతున్నాయని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలపడం జరిగింది. వారు వెంటనే స్పందిస్తూ వారి సిబ్బందితో కళ్యాణపురి రాఘవేంద్ర నగర్, బ్యాంక్ కాలనీ,ధర్మపురి కాలనీ బీరప్ప గడ్డలోని కొన్ని ప్రాంతాలలో బాగా దెబ్బతిన్న మ్యాన్ హోల్ లను పునర్నిర్మాణం చేపియ్యడం జరిగింది కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి, రామాంజనేయులు, శ్యామ్, కళ్యాణ్ పూరి అసోసియేషన్ అధ్యక్షులు వికాస్ వారి అసోసియేషన్ సభ్యులు గణేష్ వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామ సభలు, వార్డు సభలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎన్నికల నమోదు అధికారి • ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహణ
- ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణకు అవగాహన కల్పించాలి



**పరిగి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27న పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో గ్రామ సభలు, వార్డు సభలను నిర్వహించాలని ఎన్నికల నమోదు అధికారి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనాల్లో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఈ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సభల్లో ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను బీఎల్ఓలు బహిరంగంగా చదివి వినిపించనున్నారు. జాబితాలో పేరు లేని అర్హులైన భారతీయ పౌరులను గుర్తించి వారి వివరాలను నమోదు చేయడంతో పాటు, అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువతకు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించనున్నారు.

అలాగే ఓటర్ల జాబితాలో పేరు, వయస్సు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్న వారు ఫారం-8 ద్వారా సవరణలు చేసుకునే అవకాశం కల్పించనున్నారు. అర్హత లేని వ్యక్తుల పేర్లపై అభ్యంతరాలు ఉన్న వారు ఫారం-7 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు.

ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు, ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన ఫారాలు, పత్రాలపై అవగాహన కల్పించాలని బీఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన హాజరు వివరాలు, ప్రొసీడింగ్స్, ఫోటోగ్రాఫిక్ ఆధారాలను నమోదు చేసి భద్రపరచాలని సూచించారు.

అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల నమోదు అధికారి తెలిపారు.

## బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్‌కు ఘన సన్మానించిన జిల్లా సమైక్య అధ్యక్షురాలు - సొసైటీ వైస్ చైర్మన్ ఏపిఎం







**బషీరాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) :** బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి బదిలీపై పూడూరు మండలానికి వెళ్లిన షేర్ఖాన్‌ను శనివారం సమైక్య కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, ఏపీఎం పద్మారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జానకి, ఏపిఎం పద్మారావు, శేఖర్, శ్రీనిధి మేనేజర్, పూలమాలతో ఘనంగా సన్మానించి పూల బోకే అందించడం జరిగింది, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల సమైక్య కార్యదర్శి, సమైక్య సిబ్బంది, వివిధ గ్రామాల డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొని షేర్ఖాన్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షేర్ఖాన్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రభుత్వపరంగా సమైక్య సభ్యులకు అమ్మ ఆదర్శ పాఠశాల విద్యార్థుల దుస్తులు కుట్టేందుకు నిధులు మంజూరులో కొందరికి ఇబ్బందులు ఎదురైన సమయంలో షేర్ఖాన్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో విధులు నిర్వహించిన కాలంలో అందరితో సత్సంబంధాలు కొనసాగించారని, పూడూరు మండలంలో కూడా ఆయురారోగ్యాలతో విధులు నిర్వహిస్తూ ఉన్నత పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్ మాట్లాడుతూ.. తనను సన్మానించిన సమైక్య అధ్యక్షురాలు జానకి, ఏపీఎం, సిబ్బంది, సొసైటీ వైస్ చైర్మన్, డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బషీరాబాద్ మండలంలో విధులు నిర్వహించిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజల సహకారంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా తన విధులను సక్రమంగా నిర్వహించగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్య కార్యదర్శులు స్వాతి, కోశాధికారి, సీసీలు అంపయ్య, భీమ్ సింగ్, కృష్ణ, సేవ్య నాయక్, జగదీష్, నర్సమ్మ, ఎంపీడీవో సిబ్బంది వెంకటయ్య, గజేందర్, నవీన్ వంశీ, చెన్నయ్య, శివకుమార్, గ్రామ కార్యదర్శిలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్మాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి.నర్సింలు ఉపాధ్యక్షుడు టి.వెంకట్ రెడ్డి



**బషీరాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి. నర్సింలు, ఉపాధ్యక్షుడిగా టి. వెంకట్ రెడ్డి, ఎస్ రాములు, జనరల్ సెక్రెటరీ హైమద్ సాబ్, పి శామప్ప, జైంట్ సెక్రెటరీ పి రాములు, వెంకటయ్య, ట్రెజరర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్, శ్యామ్, మైలరి, ఎల్లప్ప, గోపాల్, వెంకటమ్మ, స్పోక్ పర్సన్ పాండు, మీడియా ఇన్చార్జ్ శివయ్య,ఎన్నికయ్యారు. శనివారం బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పి. నర్సింలు, ఉపాధ్యక్షుడు టి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బాడీ మొత్తం గా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరప్ప, పవన్ ఠాకూర్, శ్రీకాంత్, గ్రామ ఉపసర్పంచ్ తప్పుడు వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం మధుసూదన్, కాశప్ప ,హైమద్ సాబ్, భీమయ్య మధుసూదన్ రాములు పాండు వెంకటయ్య నాగరాజ్ శ్యామ్ రమేష్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం

అవరోధాలు లేని, సురక్షితమైన నిమజ్జనానికి శాఖల సమన్వయంతో పటిష్ఠ కార్యాచరణ






**ఉప్పల్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** రానున్న వినాయక చవితి, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ తార్నాక ప్రధాన కార్యాలయం లో కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ అన్ని జోనల్ కమిషనర్లు, విభాగాల అధిపతులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఐఏఎస్, అదనపు కమిషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యూబీడి డైరెక్టర్ సునంద, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎస్ఈలు,డిప్యూటీ కమిషనర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ ఏడాది వినాయక చవితి సెప్టెంబర్ 14న, గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 25న జరగనున్న నేపథ్యంలో నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాలు, చెరువులు, సరస్సులు, బేబీ పాండ్ల వద్ద చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, ట్రాఫిక్, భద్రత తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా సమీక్షించారు.

**నిమజ్జన కేంద్రాలు, రహదారులపై ప్రత్యేక దృష్టి :**

ప్రధాన చెరువులు, సరస్సులు, బేబీ పాండ్ల వద్ద స్టాటిక్, మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక, కృత్రిమ నిమజ్జన కొలనులను ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారులు, ఊరేగింపు మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి ప్యాచ్‌వర్క్, మరమ్మతు పనులను సెప్టెంబర్ 13లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సరూర్‌నగర్ సరస్సు, సఫిల్‌గూడ సరస్సు, కాప్రా సరస్సు తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఊరేగింపు మార్గాల్లో ఉన్న కేబుల్ వైర్లు, చెట్ల కొమ్మలు, ఇతర అడ్డంకులను ముందు గానే తొలగించాలని, అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్‌ను సైతం పునర్వ్యవస్థీకరించాలని అధికారులను ఆదేశించారు.

**భద్రతా చర్యలకు ప్రాధాన్యం :** పోలీసులు,హైడ్రా,ఫైర్ సర్వీసెస్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిఆర్ ఎఫ్) తదితర శాఖలతో సమన్వయం చేసుకుని నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన నిమజ్జన కేంద్రాల్లో బోట్లు,ఈతగాళ్లు,లైఫ్ సేవింగ్ పరికరాలు, అంబులెన్స్‌లు, పారామెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**24 గంటల పారిశుద్ధ్య నిర్వహణ :** నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో ప్రతి 3-4 కిలోమీటర్లకు ఒక గణేష్ యాక్షన్ టీమ్(జి ఎ టి) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి బృందంలో ఒక శానిటరీ సూపర్‌వైజర్, ముగ్గురు ఎస్ఎఫ్ఏలు, 21 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. గణేష్ మండపాలు, నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాల్లో మూడు షిఫ్టుల్లో 24 గంటలూ పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, చెత్త,రాళ్లు,సిడడి వ్యర్థాలు తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మినీ టిప్పర్లు, జేసీబీల ద్వారా చెత్తను సకాలంలో తరలించే లా చర్యలు చేపట్టాలని సూచించారు.

**విద్యుత్ వెలుగులు, పచ్చదనం ప్రజా సౌకర్యాలు :** ఊరేగింపు మార్గాలు, నిమజ్జన కేంద్రాలు,సరస్సుల పరిసరాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేసి, వీధి దీపాలు 100 శాతం పనిచేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిమజ్జన మార్గాల్లో చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించి అత్యవసర హార్టికల్చర్ బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

అన్ని ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు నీటి సరఫరా, డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీలను ముందుగానే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంతంగా, సురక్షితంగా,పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలుపరస్పర సమన్వయం తో ముందస్తు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు

## గడ్డి మందు పిచికారీతో పరిశుభ్రతకు ప్రాధాన్యం



**పరిగి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ఆదేశాల మేరకు శనివారం గడ్డి మందు పిచికారీ కార్యక్రమం చేపట్టారు. వార్డులో పిచ్చి మొక్కలు, గడ్డి విపరీతంగా పెరగడంతో దోమల బెడదతో పాటు విష పురుగుల సంచారం పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు తెలియజేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించి సిబ్బంది ద్వారా గడ్డి మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, వార్డుల్లో గడ్డి, పిచ్చి మొక్కల నిర్మూలనకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నరేష్, కో-ఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్న నరసింహులు, అభిరామ్ పంతులు, మాజీ కౌన్సిలర్ మల్లేష్, గణేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా విగ్రహావిష్కరణ





**ఉప్పల్, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** రాజా బహదూర్ శ్రీ వెంకట రామారెడ్డి జయంతి సందర్భం గా రాధిక ఎక్స్ రోడ్ వద్ద ఆయన విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లా డుతూ తెలంగాణ సమాజానికి, హైదరాబాద్ నగర అభి వృద్ధికి రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సేవకు, విద్యాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆదర్శాలను భావితరాలకు చేరవేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాన్ హోల్ సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జోనల్ కమీషనర్ రాధికా గుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు
- బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు,



**ఉప్పల్, ఆగస్ట్ 22, (ప్రజాజ్యోతి) :** రామాంతపూర్ డివిజన్ శారదానగర్ ఏడిఆర్ఎం హాస్పిటల్ గల్లీలో మ్యాన్ హోల్ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో జోనల్ కమీషనర్ రాధికా గుప్తా వెంటనే శాంక్షన్ చేసినందుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు ఎమ్మెల్యేకు జోనల్ కమీషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పునరుద్ధరించిన మలబార్ గోల్డ్ షోరూమ్ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి) :** పునరుద్ధరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సోమాజిగూడ షోరూమ్‌ను నటి శ్రీనిధి శెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మలబార్ గోల్డ్, డైమండ్స్ ఎండీ, ఇండియా ఆపరేషన్స్ అషేర్ ఓ, హెడ్ రిటైల్ ఆపరేషన్స్ సిరాజ్ పి.కె చేతుల మీదుగా ప్రారంభించినట్లు మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహమ్మద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ, బ్రైడల్‌తో పాటు లైట్‌వెయిట్, కాంటెంపరరీ ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా రత్నాలు, అన్‌కట్ ఆభరణాల వాల్యూ యాడిషన్‌పై సెప్టెంబర్ 14 వరకు 25శాతం వరకు తగ్గింపును ప్రకటించినట్లు తెలిపారు. షోరూమ్‌లో 100 శాతం హెచ్.యూ.ఐ.డి హాల్‌మార్క్‌డ్ గోల్డ్, సర్టిఫైడ్ డైమండ్స్, లైఫ్‌టైమ్ మెయింటెనెన్స్, బైబ్యాక్, ఫెయిర్-వాల్యూ ఎక్స్ఛేంజ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## స్విగ్గీలో గోద్రేజ్ యమ్మీస్ ఫ్రోజన్ స్నాక్స్

**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో రోజువారీ స్నాకింగ్‌ను సులభతరం చేసేందుకు గోద్రేజ్ యమ్మీస్ తన పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్‌ను స్విగ్గీలో రూ.100 లోపు ధరలకు అందిస్తున్నట్లు గోద్రేజ్ యమ్మీస్ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వర్క్ ఫ్రమ్ హోమ్ బ్రేక్స్, ఆఫీస్ స్నాకింగ్, సాయంత్రం చాయ్ టైమ్, మూవీ టైమ్ వంటి సందర్భాల్లో వీటిని నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చని తెలిపారు. గోద్రేజ్ యమ్మీస్ 'ఎస్.టీ.టీ.ఎం రిపోర్ట్ 2.0' ప్రకారం, 72 శాతం మంది భారతీయులు తమ ఫ్రోజన్ స్నాక్స్ ఎంపికలు మూడ్‌పై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. స్విగ్గీలో నూడుల్స్, సూప్స్, పాస్తా వంటి ఇతర స్నాక్స్ కూడా రూ.100 లోపు లభిస్తున్నాయని తెలిపారు.

# తాళం ఇండ్లే టార్గెట్..

## వరుస బైక్ దొంగతనాల ముఠా గుట్టురట్టు!

### ఐదుగురు నిందితులపై కేసు నమోదు.. నలుగురి అరెస్ట్

### ఒకరు పరారీ.. ఆటో, బైక్‌లు, బంగారం స్వాధీనం

### సారంగాపూర్ పోలీసుల చాకచక్యం

సారంగాపూర్, ఆగస్టు 22(ప్రజాజ్యోతి): తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడటమే కాకుండా, వరుస బైక్ దొంగతనాలతో కలకలం సృష్టిస్తున్న అంతర్జిల్లా దొంగల ముఠా గుట్టును సారంగాపూర్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. అసలేం జరిగిందంటే.. ఈ నెల 18న రాత్రి 10:30 గంటల సమయంలో అర్పపల్లి గ్రామంలో ఓ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని తులం బంగారం చైన్, రూ. 350 దొంగిలించారు. అదే సమయంలో ఇంటి యజమాని రావడంతో దొంగలు తాము వచ్చిన డియో స్కూటీని అక్కడే వదిలేసి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సారంగాపూర్ ఎస్సై గీత కేసు (క్రైమ్ నెంబర్: 109/2026, సెక్షన్: 331(4), 305 భారతీయ న్యాయ సంహిత) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**తనిఖీల్లో దొరికిపోయిన దొంగలు:**

ఆగస్టు 21న సాయంత్రం 6:00 గంటల ప్రాంతంలో సారంగాపూర్ పోలీసులు గ్రామాల్లో




పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రెచ్చపల్లి ఎక్స్ రోడ్ వద్ద బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంటాడి పట్టుకుని విచారించగా అసలు దొంగతనాల ముఠా వ్యవహారం బయటపడింది.

**నిందితుల వివరాలు:**

మొదటి నిందితుడు: ఈనగందుల పవన్ చందు 26, తండ్రి: రమేష్, కులం: పద్మశాలి, నివాసం: గుల్లాపేట గ్రామం, జగిత్యాల రూరల్ ప్రస్తుతం వేములవాడ టెంపుల్ పరిసరాల్లో ఉంటున్నాడు. ఇతనిపై వేములవాడ, సిరిసిల్ల పోలీస్ స్టేషన్లలో 5 గంజాయి కేసులు, 7 దొంగతనం కేసులు ఉన్నాయి.

రెండవ నిందితుడు: ఇంజనపల్లి జగదీశ్వర్ 23, తండ్రి: బాలయ్య, కులం: మాదిగ, నివాసం: ఎంఎస్సీ ఫామ్, ఎడపల్లి మండలం. ఇతనిపై ఇప్పటికే 4 కేసులు ఉన్నాయి.

మూడవ నిందితుడు: అహ్మద్ హుస్సేన్ 58, తండ్రి: మహమ్మద్, ముస్లిం, నివాసం: కరీంనగర్. నాల్గవ నిందితుడు: కుక్కట్ల సతీష్ 22, తండ్రి: కనకయ్య, నివాసం: రాయకల్ దేవిపల్లి గ్రామం, ఎలిగేడు మండలం, పెద్దపల్లి జిల్లా.

ఐదవ నిందితుడు: పాంచాలి సందీప్, తండ్రి: చంద్రమౌళి, నివాసం: హనుమాన్‌వాడ, జగిత్యాల టౌన్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

**ఆరు బైక్‌ల దొంగతనం.. ఆటో కొనుగోలు:**

నిందితులు అర్పపల్లి దొంగతనమే కాకుండా బోయినపల్లి, కొడిమ్యాల, కోనరావుపేట, జగిత్యాల రూరల్, నిజామాబాద్ మండలాలలో మొత్తం ఆరు బైక్‌లను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన బైక్‌లలో ఒకదానిని మూడవ నిందితుడైన అహ్మద్ హుస్సేన్‌కు అమ్మారు. అతని ద్వారా పరిచయమైన నాల్గవ నిందితుడైన కుక్కట్ల సతీష్‌కు మూడు బైక్‌లను, ఐదవ నిందితుడైన పాంచాలి సందీప్‌కు ఒక బైక్‌ను అమ్మినట్లు తెలిపారు. కాగా, బైక్‌లు అమ్మగా వచ్చిన డబ్బులతో నాల్గవ నిందితుడు కుక్కట్ల సతీష్ వేరొక వ్యక్తి వద్ద ఒక ఆటోను కూడా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని కోర్టులో రిమాండ్ చేశారు. పరారీలో ఉన్న ఐదవ నిందితుడు పాంచాలి సందీప్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రసవ సమయంలో తీవ్ర గుండె వైఫల్యం ఎక్మో పద్ధతిలో యువతికి ప్రాణదానం

### తల్లీబిడ్డలను కాపాడిన యశోద హాస్పిటల్స్ వైద్యుల బృందం

కరీంనగర్ టౌన్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి): ప్రసవ సమయంలో తీవ్రమైన గుండె వైఫల్యంతో పాటు కార్డియాక్ అరెస్ట్‌కు గురైన 23 ఏళ్ల యువతికి యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో అత్యాధునిక ఎక్మో (ఎక్స్ట్రాకార్పోర ియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) చికిత్స అందించి వైద్యులు ప్రాణాలు కాపాడారు. చికిత్స అనంతరం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా డిశ్చార్జ్ కావడం విశేషం. ప్రసవ సమయంలో యువతికి తీవ్రమైన గుండె వైఫల్యం ఏర్పడి పరిస్థితి విషమించింది. అనంతరం కార్డియాక్



అరెస్ట్ కూడా సంభవించడంతో ఆమెను అత్యవసరంగా యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి తరలించారు. అక్కడ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని నేతృత్వంలో వైద్య బృందం ఆమెకు అత్యాధునిక ఎక్మో చికిత్సను ప్రారంభించింది. కార్డియాలజీ, క్రిటికల్ కేర్, వాస్క్యులర్ సర్జరీ, ప్రసూతి–స్త్రీరోగ, నెఫ్రాలజీ విభాగాలకు చెందిన నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో పాటు బహుళ అవయవాలపై ప్రభావం ఉన్నప్పటికీ, ఎక్మో ద్వారా గుండె, ఊపిరితిత్తులకు అవసరమైన జీవనాధారాన్ని అందిస్తూ వైద్యులు పరిస్థితిని నియంత్రించారు. క్రమంగా యువతి ఆరోగ్యం మెరుగుపడటంతో ఎక్మో నుంచి విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా కరీంనగర్లో మీడియాతో డాక్టర్ దామోదర్ రెడ్డి గౌని మాట్లాడుతూ, “బహుళ అవయవ వైఫల్యంతో కూడిన అత్యంత క్లిష్టమైన ప్రసూతి కేసుల్లోఎక్మో వంటి అధునాతన లైఫ్ సపోర్ట్ వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. సరైన సమయంలో చికిత్స ప్రారంభించడం, వివిధ వైద్య విభాగాల నిపుణుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ యశోద హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి అండగా రైతు బీమా

### చెక్కును అందజేసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల రూరల్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెల్మల గంగాధర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా పథకం



కింద రూ.5 లక్షల చెక్కును జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం ఎంతో అభినందనీయం. రైతు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకం దేశంలోనే ఆదర్శప్రాయమైన సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోంది. రైతు మరణంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, బాపురెడ్డి, సాగర్ తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గోడిసెలపేటలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీకి నూతన సారథులు

ఎండపల్లి, ఆగస్ట్ 22, ప్రజా జ్యోతి: మండలంలోని గోడిసెలపేట గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా అరికెళ్ల ప్రశాంత్, ఎంఎస్పీ అధ్యక్షుడిగా గజ్జల మల్లయ్యను నియమించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి రేణిగుంట్ల సాగర్ సూచనతో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నియామకంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



జరిగిందని వారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సంస్థలను బలోపేతం చేసి, మాదిగల హక్కులు, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని నూతన అధ్యక్షులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నూతన, కార్యవర్గాన్ని నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ గా యెన్నం మనోహర్ ?



చొప్పదండి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ గా చిట్యాలపల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకుడు యెన్నం మనోహర్ పేరు దాదాపు ఖరారు అయినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. ఈ పదవి కోసం పలువురు పోటీపడినప్పటికీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మనోహర్ కే అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బలహీన వర్గాల నాయకుడు, స్నేహశీలి, మృదుస్వభావి, అందరినీ కలుపుకు పోయే మనస్తత్వం గల యెన్నం మనోహర్ ను నియమించాలని పార్టీ కార్యకర్తలు కూడా కోరుతుండడంతో ఎమ్మెల్యే మనోహర్ వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. అర్నకొండ సింగిల్ విండో పరిధిలో మంగళపల్లి, చిట్యాలపల్లి, రేవల్లి తదితర గ్రామాలు ఉన్నాయి. చొప్పదండి సింగిల్ విండో ను ఓసీకి కేటాయించడంతో ఆర్నకొండను బీసీకి కేటాయించాలని కృత నిశ్చయంతో మేడిపల్లి సత్యం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా వాటిని విజయవంతం చేసేందుకు ఎన్నం మనోహర్ కృషి చేస్తున్నారని, ఇటువంటి చిత్తశుద్ధితో పార్టీకి పనిచేసే నాయకుడికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించడం పట్ల పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సముచిత నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.

## రాజకీయ విమర్శలతో సమస్యలు పరిష్కారం కావు

### మంత్రి వ్యాఖ్యలపై బీజేపీ నేతల స్పందన

ఎండపల్లి, ఆగస్టు 22, ప్రజా జ్యోతి: బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వ్యాఖ్యలను బీజేపీ మండల అధ్యక్షుడు రావు హనుమంతరావు,



రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ఖండించారు. ఇటీవల గత గురువారం ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఒక సందర్భంలో బిజెపి బిఆర్ఎస్ రెండూ ఒకటేనన్న అంశంపై, శనివారం మండల బిజెపి నాయకులు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు పార్టీలను కలిపి ఒకటే అని ఏ ఆధారంతో అన్నారో మాకు తెలియదు కానీ ,రాజకీయంగా రెండు పార్టీలకు భిన్నమైన సిద్ధాంతాలు, విధానాలు ఉన్నాయని , రెండు ఒకటి ఎలా అవుతాయని,మీరు .ప్రజలకు ఇచ్చిన హామీలు,అలాగే పలు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ,ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం కంటే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, మా పార్టీకి కార్యకర్తలే అభ్యర్థులని ,బీజేపీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు.ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాజకీయ ఆరోపణలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రావు హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రవి, మేడిపల్లి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి, మూల ప్రశాంత్ మేడిపల్లి రాజు, జిల్లా నాయకులు తిరుమల్ ప్రమోద్, మండల నాయకులు సట్టా రవిరాజ్ ,ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవి సంతోష్, బూత్ అధ్యక్షులు కొదురుపాక అశోక్, మండల పార్టీ కార్యదర్శి దాసరి మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ప్రజలకు మరింత చేరువగా.. జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

### గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి

### వార్షిక తనిఖీల్లో భాగంగా గంభీరవుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ గితే

గంభీరావుపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు.అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి,కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ లో అందుబాటులో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారూ.దొంగతనం కేసుల ఛేదనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో అవసరమైతే ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులను ఛేధించడంతో పాటు రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్టేషన్ పరిధిలో గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని,డయల్–112కు ఫోన్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా



చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తు, ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### మండల అధ్యక్షుడిగా అక్కెనపల్లి సురేష్ మాదిగ

కొనరావుపేట, ఆగస్టు.22(ప్రజాజ్యోతి): మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు.

మండల ఇన్‌చార్జి ఎలగందుల బిక్షపతి మాదిగ,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి ,మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ... మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి ఉద్యమాలు నిర్మించాలని, మహనీయుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. ఎమ్మార్పీఎస్ కోనరావుపేట మండల అధ్యక్షుడిగా అక్కెనపల్లి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మెర్గు వెంకటేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా ముత్యం రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రవి మాదిగ, కార్యదర్శిగా తాండ్ర ప్రతాప్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఆవునూరి లచ్చన్న మాదిగ, శోభ రాణి మాదిగ, తర్రె శంకర మాదిగ, గజ్జల అశోక్ మాదిగ, ఎగ్లాస్‌పూర్ సర్పంచ్ పసుల పోచయ్య మాదిగ, వివిధ గ్రామాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ ఈవో ఆకస్మిక తనిఖీలు: టీటీడీ ఎంక్వయిరీ, గ్యాస్ గోదాం పరిశీలన

### వసతి బుకింగ్, నగదు లావాదేవీల్లో పారదర్శకత ఉండాలి: ఈవో రమాదేవి

వేములవాడ,ఆగస్ట్,22:ప్రజాజ్యోతి: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో ఎల్. రమాదేవి టీటీడీ ఎంక్వయిరీ కార్యాలయం, భారత్ గ్యాస్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీటీడీ ఎంక్వయిరీ ఆఫీస్‌లో వసతి బుకింగ్ నగదు, రికార్డులు,



రసీదులను పరిశీలించారు. గ్యాస్ గోదాంలో సిలిండర్ల స్టాక్, పంపిణీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. నగదు లావాదేవీలు, రికార్డుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని ఈవో స్పష్టం చేశారు. సిలిండర్ల నిల్వ వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి బుకింగ్ సేవలు వేగవంతంగా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీల్లో పర్యవేక్షకులు, అరుణ్, రాజేందర్, పీ.ఆర్.ఓ,పెరుక. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్

ఇల్లంతకుంట ఆగస్టు 22(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం రోజు సర్పంచ్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లంతకుంట పిఎసిఎస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు ఈ సందర్భంగా



రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మామిడి రాజు, ఉపసర్పంచ్ అవినాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకరాజు, మాజీ సర్పంచ్ మంద సుశీల–లింగం, పంచాయతీ సెక్రెటరీ,వార్డ్ మెంబర్లు, అధికారులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంత్రి కావాలని తిరుమలలో మొక్కు

చొప్పదండి, ఆగస్టు 22(ప్రజాజ్యోతి): చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి దక్కాలని కోరుకుంటూ శనివారం యూత్ కాంగ్రెస్ చొప్పదండి మండల అధ్యక్షులు నల్లాల అఖిల్ తిరుమలలో అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలేశుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ "మా నాయకుడు మేడిపల్లి సత్యం నిత్యం ప్రజల కోసం పని చేసే నాయకుడు. ఆయన మంత్రి అయితే నియోజకవర్గం విద్య, వైద్యం, రోడ్లు, ఉపాధి రంగాలలో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది. సత్యం కు మంత్రి పదవి రావాలని ఆ వెంకటేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా వేడుకున్నాను" అని తెలిపారు. సత్యం నాయకత్వంలో చొప్పదండి మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆకాంక్షించారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్షులుగా బాజీ



**సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులుగా కోమేపల్లి కాలనీకి చెందిన ఎస్కె బాజీ నియమితులయ్యారు. శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పు హనుమంతరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఎస్.కె బాజీకి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీసీల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తూ, బీసీల సమస్యల పరిష్కారానికి ఎస్.కె బాజీ కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన ఎస్. కె బాజీ ప్రస్తుతం సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్‌గా కొనసాగు తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, దేవుళ్ళ శీను, బీసీ సంఘం నాయకులు షేక్ ఖలీల్, రహీం, ఖాదర్ బాబా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### కిష్టారం ఓసీని సందర్శించిన
## డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లు

**సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసీని సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులతో కలిసి కిష్టారం ఓసీని పరిశీలించారు. అనంతరం కిష్టారం ఓసీ క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్యాంటీన్‌లోని






పరిస్థితులను, కార్మికులకు అందుతున్న సౌకర్యాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులందరికీ నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్, అధికారులు, కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**పాలేరు ఆర్.సీ ఆగస్టు22 ప్రజా జ్యోతి** రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్థరాత్రి ఆదివాసుల నేతల అరెస్ట్: దీక్ష భగ్నం

**గుండాల ఆగస్టు 22 ప్రజా జ్యోతి** ఏకలవ్య పాఠశాలలో తీజ్ పండగ వ్యవహారంలో ఆదివాసి నేతల ఆందోళన అనంతరం అమర నిరాహార దీక్ష చేస్తున్న నేతలను శుక్రవారం అర్ధరాత్రి అరెస్టు చేసి దీక్షను భగ్నం చేశారు. గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో ఏకలవ్య పాఠశాలలో లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయులు తీజ్ పండుగను అట్టాసంగా చేయడానికి వ్యతిరేకిస్తూ, గిరిజన విద్యార్థులపై వివక్షతను ఖండించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆందోళన చేసిన అనంతరం శుక్రవారం ఉదయం అమర నిరాహార దీక్ష కు గిరిజన సంఘాలు పోనుకోవడంతో శుక్రవారం పాఠశాల ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో సమాచారం తెలుసుకున్న జిల్లా అధికారులు దివ్య నాయకులతోపాటు విద్యార్థులు మాట్లాడి సానుకూల వాతావరణ కోసం ప్రయత్నించిన విఫలం కావడంతో పోలీసులు దీక్షను భగ్నం చేసి అర్ధరాత్రి గిరిజన సంఘ నేతలను అరెస్టు చేశారు చుంచు రామకృష్ణ, అరుణ్ కుమార్, పెండ్లి కట్ల నాగరాజు, కల్తీ లక్ష్మణ్ లను అరెస్ట్ చేసి ఇల్లందుకు తరలించారు శనివారం ఉదయం విడుదల చేశారు

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదు



**గుండాల ఆగస్టు 22 ప్రజా జ్యోతి** విద్యార్థుల మధ్య కుల గొడవలు సృష్టిస్తున్న గెస్ట్ ఉపాధ్యాయుల ను విధుల నుండి తొలగించే వరకు ఉద్యమం ఆగదని తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి కోడం వెంకటేశ్వర్లు అన్నారు. అరెస్టులతో ఆదివాసులను అణిచివేయాలని అనుకోవడం పాలకుల అవివేకమని అన్నారు. ఆదివాసి విద్యార్థుల మీద జరుగుతున్న వికృత చేష్టలు అధికారులు చూశారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు, లేనియెడల ఐటీడీఏ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివారం సంఘాల నేతలు చంద్రయ్య దొర, పూణెం రమణబాబు లు పాల్గొన్నారు

## ప్రతి బాలబాలికకు భద్రమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత

- జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు
- విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం అత్యంత ఆవశ్యకం
- గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పాఠశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను టీచర్లు నిశితంగా గమనించాలి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం-2024 క్రింద బాలల సంరక్షణ అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రత్యేక అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, తల్లి కోడి తన రెక్కల కింద పిల్లలను పెట్టుకుని ప్రమాదాల నుండి ఎలా ఆప్యాయంగా కాపాడుకుంటుందో, సమాజంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అదే రీతిలో ప్రేమతో, బాధ్యతతో సంరక్షించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలపై, తమ ప్రాథమిక హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో చిన్న పిల్లలకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్' గురించి సరైన రీతిలో అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలన్నారు. అనవసరపు స్పర్శను గుర్తించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు (భయం, ఒంటరితనం, ఆందోళన) కనిపిస్తే టీచర్లు వెంటనే గమనించాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే మార్గదర్శకులుగా నిలవాలన్నారు. బాలల సంరక్షణ అధికారులు తమ విధులను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పిల్లలపై జరుగుతున్న వేధింపులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలన్నారు. మొక్కై వంగనిది.. మానై వంగునా అనే సామెతను గుర్తు చేస్తూ, బాల్యం నుంచే పిల్లలకు మంచి నడవడిక, బుద్ధులు, నైతిక విలువలు నేర్పించడం చాలా అవసరమని తెలిపారు. బాల్యాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దితేనే భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సమాజం చాలా వేగంగా మారుతోందని, దీనివల్ల బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయని అన్నారు. అధికారులందరూ చట్ట పరిధిని, తాజా నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్టాల అమలు క్షేత్రస్థాయిలో మాత్రమే స్పష్టమైన ఫలితాలను ఇస్తుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు. బాలల సంక్షేమం, హక్కుల కాపాడటంలో ఎలాంటి అలసత్వానికీ తావులేదని స్పష్టం చేశారు. ప్రతి బిడ్డకు సురక్షితమైన వాతావరణం కల్పించేలా జువైనల్ జస్టిస్ యాక్ట్, పోక్సో చట్టం వంటి విధానాలను బాధ్యతాయుతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు డా. పి.పి.కృష్ణ అర్జున్, డా. జి.వి. మహేష్ నాథ్, వి. శ్రీనయ్య, ఎం.శ్రీనివాస్, ఎం. కల్పన, వి. శివ రంజని, టి. మురళి మోహన్, పి.దేవి మానస, షేక్ మీరా ఖాసీం సాహెబ్, కె.జ్యోతిర్మయి, బి.రజని, వై.బిందుప్రియ, ఏ.ప్రవీణ్, బి. నాగలక్ష్మి, జి. అఖిల గౌడ్, వి. దీప్తి, జి. నిష్క, బి. నాగ సుమ బాల, వి. లావణ్య, జిల్లా బాల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

- పూరిగుడిసె..టార్పాలిన్ వారికే ఇందిరమ్మ ప్రాధాన్యత
- నీటిని వృధా చేయకండి..భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు
- మండల స్థాయి సమీక్ష సమావేశంలో అధికారుల వెల్లడి.




**నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** ప్రస్తుత పరిస్థితుల ఎల్నినో ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్' వెన్నపూసల సీతారాములు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు ఆ ధ్వ ర్యం లో శనివారం మండల స్థాయి సమీక్ష స వ మా వే శం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్ష చేశారు. అనంతరం చైర్మన్ సీతారాములు మాట్లాడారు... ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుటుందన్నారు. సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికారులు విధులను చిత్తశుద్ధితో చేసి ప్రభుత్వం లక్ష్యం ను నెరవేర్చాలని సూచించారు. ఎల్నినో తట్టుకునేందుకు నీటిని. పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ యం.యర్రయ్య మాట్లాడుతూ...మొదటి విడత లోని ఇందిరమ్మ ఇళ్ల ను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. రెండో విడత లో 600 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేశారన్నారు. పూరి గుడిసెలు, టార్పాలిన్ ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫించన్ ల దరఖాస్తులు నిబంధనల మేరకు ఆన్లైన్ చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ జెఈ మాధవి మాట్లాడారు... రానున్న కాలంలో ఎల్నినో వలన అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నీటిని వృధా చేయకుండా, "పొదుపు గా వాడుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి యం. శ్రీనివాసరావు, ఆయా పంచాయతీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాయపూడి రామారావు, కట్టెకోల నాగార్జున, శీలం వెంకటలక్ష్మి, బోయిన వేణు, కమదన ప్రవీణ్, దండా రంగయ్య, ధీరావత్ ఆశోకరాణి, అమరగాని యల్లయ్య, తేజావత్ శివాజీ, గుండపనేని లక్ష్మణావు. ఏలూరి రామారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు పైనే దృష్టి సాదించాలి

- వర్గ విభేదాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలి
- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్





**గుండాల ఆగస్టు 22 ప్రజా జ్యోతి** విద్యార్థులు వర్గ విభేదాలు లేకుండా కెరియర్ పై దుస్థితి సాధించి చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు శనివారం మండలంలోని ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను సందర్శించారు పాఠశాలలో జరుగుతున్న ఆందోళనకర పరిస్థితులను పరిశీలించేందుకు పాఠశాలను సందర్శించిన అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో విరివిరిగా సమావేశమై పాఠశాలలో జరుగుతున్న సంఘటనను అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు చదువుకోవాలని ఎంతో నమ్మకంతో పంపించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధతో చదువుకోవాలన్నారు పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి తోటి విద్యార్థితో కలిసి మెలిసి ఉండి ఒకే కుటుంబం వలె ఉండాలని కోరారు . ఇంటిని తల్లిదండ్రులను వదిలి దూరంగా ఉంటూ చదువుకోవాలని వచ్చినప్పుడు అందరూ సమన్వయంతో ఉండి చదువుకోవాలని, నీది నాది అనే భావనను ఎవరు మనసులో పెట్టుకోకుండా అందరూ కలిసి చదువు పైన దృష్టి సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, పిల్లలను సన్మార్గంలో పయనించేలా మంచి మాటలు ప్రతిరోజు చెప్పాలన్నారు . దేవాలయం లాంటి విద్యాలయాలలో పోలీసులు ప్రవేశించరాదని, వారు ప్రవేశించారంటే కొంత తేడా ఉన్నట్లేనని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు . ఏ విధమైన చర్యలు సంఘటనలు జరిగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి వెనకాడమన్నారు.

## జీవో నెంబర్ 97 రద్దు చేయాలి

- బీఆర్ఎస్ యువజన విభాగం నిరసన
- ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేత

**చర్ల, ఆగస్టు 23:(ప్రజా జ్యోతి):** జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చర్ల మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జి మానే రామకృష్ణ, మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, నియోజకవర్గ యువజన నాయకుడు కాకి అనిల్ సూచనలతో మండల యువజన విభాగం అధ్యక్షుడు అంబోజి సతీష్, కార్యదర్శి కుప్పల నిరంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 97 ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అప్రెంటిస్ శిక్షణా కేంద్రాలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి, అలాగే శక్తి శాఖ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ సెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరే అవకాశం ఉందని కొత్త విధానం వల్ల ఈ లేటరల్ ఎంట్రీ విధానానికి ఆటంకం కలిగే అవకాశం ఉందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విధానంలో కొనసాగితే ఫీజులు పెరిగే అవకాశం ఉందని పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక విద్యను అందించే పాలిటెక్నిక్ వ్యవస్థను కేవలం లేబర్, స్కిల్లింగ్ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. విద్యార్థులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 97ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తరఫున బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవి, పాకలపాటి సత్యనారాయణ రాజు, బొజ్జ ప్రణయ్, పంజా రాజు, మామిడి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంబత్తిని రాంబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల రామదాసు, బీసీ సెల్ అధ్యక్షుడు గోరెంట్ల వెంకటేశ్వర్లు, తడికల చంద్రశేఖర్, యువజన నాయకులు సృజన్, ప్రేమ్, కృష్ణంరాజు, వంశీ, సాగర్, నితీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.





# ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కు తొలి అడుగు

**ఆర్లి (బి) లో 169.32 ఎకరా లకు సెక్షన్ 11 నోటిఫికేషన్ జారీ**

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 22, (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన ఎయిర్ పోర్స్, ఎయిర్ పోర్ట్ కల నెర వే రబోతోంది.ఆదిలాబాద్ లో ప్రతిపాదిత ఎయిర్ ఫోర్స్ స్టే షన్, సివిల్



ఎయిర్ పోర్ట్, ఏ ర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి అధికారిక అడుగు వేసింది. ఆర్లి (బి) గ్రామంలో 169.32 ఎకరాల భూసేకర ణకు జిల్లా యంత్రాంగం సెక్ష న్ 11 కింద ప్రాథమిక నోటి ఫికేషన్ ను 30.09.2025 న జారీ చేసింది.ఈ ఎయిర్ పోర్ట్ వల్ల ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాకు పెద్ద ఎత్తున అభివృద్ధి, ఉపాధి, అనుసం ధానం, భద్రత లభిస్తుంది. వేగవంతంగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్న రాష్ట్ర ప్రభు త్వం, ముఖ్యమంత్రి ఎ. రే వంత్ రెడ్డికి, కేంద్ర ప్రభు త్వం, ప్రధాని నరేంద్ర మోదీ కి, రక్షణ శాఖకు స్థానికులు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి బా లూరి గోవర్ధన్ రెడ్డీ మన స్పూర్తిగా కృతజ్ఞతలు తెలి పారు. రైతులకు 2013 చ ట్టం ప్రకారం సరైన పరిహారం ఇచ్చి, త్వరగా భూసేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ స్వచ్ఛందంగా తప్పు కోవాలి

**రాష్ట్ర ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కూతురు సు ష్మిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపు తున్నాయి.



ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి పై, పార్టీపై చేసిన ఆరోపణలను మంత్రులు త ప్పుపడుతున్నారు. కూతు రు చేసిన ఆరోపణలకు బా ధ్యతగా పార్టీ అధిష్టానం చ ర్యలు తీసుకోకముందే స్వ చ్ఛందంగా మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని డి మాండ్ చేశారు. శనివారం పలు అభివృద్ధి కార్యక్రమా లను ప్రారంభించేందుకు ఆ దిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు వచ్చిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కుటుంబంలో ఎవరు తప్పు చేసినా కుటుంబ పెద్ద బాధ్య త వహించాల్సిం దేనని వ్యా ఖ్యానించారు. సుష్మిత కు పార్టీతో సంబంధం లేదని స మంజసం కాదన్నారు. పార్టీ లో సభ్యత్వం లేకున్నప్పటికీ కూతురు చేసీన ఆరోపణల కు బాధ్యత వహించాల్సిందే నని, ఒక బాధ్యత గల ము ఖ్యమంత్రి పై ఆరోపణ లు చేయడం సమంజసం కాద న్నారు.

# పూర్తిస్తాయి వైద్య కేంద్రాలుగా కమ్యూనిటీ ఆస్పత్రులు

**టీచింగ్ హాస్పిటళ్లలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): ఆయా కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రులను పూర్తిస్థాయి వైద్య కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. జిల్లా, ఏరియా ఆస్పత్రుల్లోనూ మేజర్ సర్జరీలు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి దామోదర్ మాట్లాడారు. టీచింగ్ హాస్పిటళ్లలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. జిల్లా, ఏరియా ఆస్పత్రులు, 1,616 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమిస్తామని చెప్పారు. చిన్న సమస్యలకే పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయొద్దని ఆదేశించారు.అవసరమైతేనే పేషెంట్లను పై స్థాయి ఆస్పత్రులకు రిఫర్ చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. అత్యవసర రిఫరల్‌కు ముందు సంబంధిత ఆస్పత్రికి సమాచారం ఇవ్వాలని సలహా ఇచ్చారు. అవసరమున్న ఆస్పత్రుల్లో కొత్త సీటీ స్కాన్లు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతామని అన్నారు. పరికరాల ప్రతిపాదనలకు రోగుల సంఖ్య, అవసరంపై జస్టిఫికేషన్ తప్పనిసరని చెప్పారు. డీసీహెచ్‌ఎస్‌లు వారానికి కనీసం ఒకరోజు ఆకస్మిక తనిఖీలు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డీసీహెచ్ఎస్‌లు విధులకు గైర్హాజరు, విధుల నుంచి ముందే వెళ్లిపోతే కఠిన చర్యలు ఉ ంటాయని హెచ్చరించారు. ఆయా ఆస్పత్రుల్లో సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని అన్నారు. పరిశుభ్రత, తాగునీరు, బయోమెడికల్ వేస్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రతి నెలా డీసీహెచ్ఎస్‌ల వర్క్ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

# పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**గిరిజన విద్యార్థులకు నాణ్య మైన విద్య, మెరుగైన వస తులు కల్పిస్తాం: రాష్ట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 22, (ప్రజా జ్యోతి ): పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిం చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎ స్టీ సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ కుమార్ అ న్నారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నాయకత్వంలో వి ద్యారంగానికి అత్యంత ప్రా ధాన్యత ఇస్తూ, మారుమూ ల గిరిజన ప్రాంతాల విద్యా ర్థుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని భావిస్తున్నా మని చెప్పారు.ఆశ్రమ, గు రుకుల పాఠశా లలను కా ర్పొరేట్ పాఠశాలలకు దీటు గా తీర్చిదిద్దేం దుకు ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పి స్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకుని ఉన్నత ల క్ష్యాలను సాధించాలని ఆ కాంక్షించారు. ఉపాధ్యాయు లు విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని మ రింత అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఎ స్సీ, ఎస్టీ సంక్షేమ



నిర్వ హిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ట డీ సర్కిల్, గిరిజన స్టడీ స ర్కిల్ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమై న శిక్షణ అందిస్తూ అనేక మంది ఉన్నత స్థాయి ఉద్యో గాలకు ఎంపికవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఉ న్నత పారు. విద్యార్థుల్లో ప్రాథమి క అక్షరాస్యత, సంఖ్యా సా మర్థ్యాలను పెంపొందించేం దుకు ఉపాధ్యాయులకు క్ర మం తప్పకుండా శిక్షణ, నె లవారీ సమీక్షలు నిర్వహిస్తు న్నామని వివరించారు. వి ద్యార్థుల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని,



చదువులు, పోటీ పరీ క్షల కోసం ప్రత్యేక కోచింగ్ స దుపాయాలను మరింత వి స్తరించేందుకు ప్రభుత్వం కృ షి చేస్తోందన్నారు. విద్యార్థు లు కష్టపడి చదివి తల్లిదం డ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావా లని ఆకాంక్షించారు.

స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్ర ధాన లక్ష్యమని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్ర జాప్రతి నిధులు, అధికారు లు, ఉపాధ్యాయులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న డిజిటల్ బోర్డు లు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర ఆధునిక సౌకర్యాలను వి ద్యార్థులు సద్వినియోగం చే సుకోవాలని కోరారు.పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పా ఠశాలల అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పిలు పునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యం త్రాంగం ప్రత్యేక చర్యలు చే పడుతోందని తెలిపారు. ఆ శ్రమ పాఠశాలలు, గురుకు లాల్లో విద్యార్థులు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుం చి ఆశ్రమ పాఠశాలల్లో ఫౌం డేషనల్ లిటరసీ అండ్ న్యూ మరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అ మలు చేస్తున్నామని తెలి

ఉమ్మడి జిల్లా ఐటీడీ ఏ పరిధిలోని 400కు పైగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రూ. 20 కోట్లతో మరమ్మతు ప నులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఆశ్రమ పాఠశా లల్లో సీఆర్‌టీ సిబ్బంది కొర త, అత్యవసర ఆరోగ్య స మస్యలు, ఇతర సమస్యల ను పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉట్నూరు ఐటీడీ ఏ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తు న్న 'వికాసం స్కూల్' ను మ రింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అం దిస్తామని తెలిపారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఆరో గ్యం, పోషకాహారం అందిం చి వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం సమన్వయంతో పనిచే స్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు విద్యార్థిను లకు ఏకరూప దుస్తులు, కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ క మిషనర్ సంతోష్, ఎస్ ఈ టిడబ్ల్యూ ఫణికుమారి, అద నపు కలెక్టర్ రాజేశ్వర్, ఏ ఎ స్పీ రుత్విక్ సాయి కోటే, ఆ ర్డీఓ మోహన్ సింగల్, డి. ప్రే మకళ, డీటీడీఓలు అంబా జీ, నిహారిక, మార్కెట్ కమి టీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, స ర్పంచ్ అనిత జాదవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పా ల్గొన్నారు.

తెలిపారు.శనివారం మంత్రి ఉట్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ అ ఖిల్ మహాజన్ పూల మొ క్కలు అందించి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసు ల గౌరవ వందనం స్వీకరిం చారు.ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్ ప్యా నెల్‌ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్యా నెల్ ఏర్పాటుకు సంబంధిం చిన వివరాలను అధికారు లు మంత్రికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏ ర్పాటు చేసిన దుస్తుల పం పిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద, గిరిజన విద్యార్థులు ఎలాం టి ఆర్థిక ఇబ్బందులు లేకుం డా విద్యను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. ఐటీడీఏ పరి ధిలోని పాఠశాలల్లో విద్యా ర్థులకు నాణ్యమైన యూని ఫాంలు, షూస్, పుస్తకాలు, ఇతర అవసరమైన సౌక ర్యాలు అందించడం ప్రభు త్వ బాధ్యతగా

శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీ సుకుంటామని మంత్రి తెలి పారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీ సిబ్బంది సమస్య లను పరిష్కరి స్తామని హా మీ ఇచ్చారు. గిరిజన ప్రాం తాల సమగ్ర అభివృద్ధికి ప్ర భుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వస తులు, సంక్షేమ రంగాలను మరింత బలోపేతం చేస్తామ ని మంత్రి స్పష్టం చేశారు. గి రిజన ప్రాంతాల్లో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, శారీరక దారు ఢ్యంపై కూడా ప్రభుత్వం ప్ర త్యేక దృష్టి సారిస్తోందన్నా రు. ఆశ్రమ, రెసిడె న్షియల్ పాఠశాలల్లో డిజిటల్ తరగ తి గదులు, జూంబా, ఏరోబి క్స్ వంటి కార్యక్రమాలు ని ర్వహించడం అభినందనీ యమని పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ దండే విఠల్ మా ట్లాడుతూ, పేద, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యా ర్థులు ఉన్నత విద్యను అ భ్యసించి కలెక్టర్లు, ఇంజనీ ర్లు, వైద్యులు, ఐఏఎస్, ఐ పీఎస్ వంటి ఉన్నత స్థానా లకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యా ర్థుల ముఖాల్లో చిరునవ్వు లు చూడాలనే ఉద్దేశంతో ఇ లాంటి కార్యక్రమాలు

# తువులకు ఉన్న ప్రాధాన్యత మనుషులకు లేదు

**అధికారుల పై తీవ్రంగా మండిపడ్డ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 22, (ప్రజా జ్యోతి ): నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాల నలో కనీసం జంతు వులకు ఉన్న ప్రాధాన్యత మనుష లకు లేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారుల పై తీవ్ర ఆగ్రహం ప్రభుత్వ పాఠ శాలల్లో సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. పిల్లలకు మెరుగైన విద్య అందించం డం ముఖ్యం, చదువే భవి ష్యత్తు నిర్మిస్తుంది కానీ ఇత ర పనులు కాదని అన్నారు. గతంలో గిరిజనులతో కల క ళ







వ్యక్తం చేశారు. శని వారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అ ధ్యక్షతన ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, దివ్యాంగుల శాఖ ల అధికారులతో అభివృద్ధి కా ర్యక్రమాలపై నిర్వహించి న సమీక్ష సమావేశంలో బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర మంత్రి వచ్చి దివ్యాంగులకు సైకిళ్ళు అం దజేసే విషయం కనీసం ఎ మ్మెల్యేలకు సమాచారం లే దని మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు అ ధికారులు కనీసం సమాచా రం ఇవ్వకపో వడం సరైన పద్ధతి కాదని మండిపడ్డా రు. వందలాది ఏండ్లుగా మారుమూల ప్రాంతాల్లో ని వసిస్తున్న గిరిజనులకు కొత్త గా తీసుకొచ్చిన చట్టాలతో ఇబ్బందులు పెట్టడం సమం జసం కాదని, అటవీ అధికా రులు హింసించడం మాను కోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చద వడానికి ఆసక్తి చూపిస్తున్న ప్పుడు ప్రభుత్వం వాళ్ళకి సహకరించి లాడిన ఐటిడిఏ లు ఇ ప్పుడు కనీసం గెట్ వద్దకు కూడా ప్రజలు రాక దివాల గా మారాయి. వాటికి నిధు లు కేటాయించి అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశా రు.ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు కీలక అంశాల ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీసుకెల్లారు. ఫారెస్టు అధి కారులు అమాయక గిరిజ నులను ఇబ్బందులు పెట్ట డం మానుకోవాలని, ప్రభు త్వ పాఠశాలల్లో సీట్లు పెంచి విద్యార్థుల భవిష్యత్తుకు స హకరించాలని,ఐటిడి ఎను అభివృద్ధి చేసి వాటికి అధి కారం ఇవ్వాలని కోరారు. ఎస్సి కార్పొరేషన్ ద్వారా ని యోజకవర్గంలో గల బోర్లు, మోటర్ల సమస్యలు తీర్చా లని, ఎన్ ఎచ్ 44 జాతీయ రహదారిపై ఉండే నెరడిగొం డ మండల కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాల అటవీశాఖ భూమి అని తి ప్పలు పెట్టడం సరికాదని అన్నారు. పోడు పట్టాల రై తులకు ఇబ్బందులు పెట్టొ ద్దని అన్నారు.జంతువుల కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మి స్తున్నారు కానీ గిరిజనుల పట్ల కనీసం కనికరించట్లేదే ని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మానవీయ కోణంలో అమలవుతున్న రేషన్ పథకం

జనగామ,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): మానవీయ కోణంలో అమలు చేస్తున్న గొప్ప పథకం సన్న బియ్యం పంపిణి పథకం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కోటి 06లక్షల రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి ఉచిత సన్న బియ్యం పంపిణి జరుగుతందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పేద ప్రజల. పట్ల ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణి చేయాలన్నారు. బడా వ్యాపారవేత్తలకు వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తారు కానీ పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టరని విమర్శించారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు దుర్మార్గంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఎన్నికలు ఏవైనా నిజాయితీగా ఉండే వారిని, ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకుంటేనే గ్రామంలో అయినా, నియోజకవర్గంలో అయినా అభివృద్ధి జరుగుతుందని కడియం శ్రీహరి సూచించారు.. వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో, ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వేలేరు, ధర్మసాగర్ మండలాలకు సంబంధించిన కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అత్యంత భద్రతా ప్రమాణాలతో జారీ చేసిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుర్మార్గంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఎక్కడో ఆదిలాబాద్ లో సంజీవ రెడ్డి అనే వ్యక్తికి ఇతర కాంగ్రెస్ నాయకులకు గొడవ జరిగితే అది కడియం శ్రీహరిపైనే జరిగింది అని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇంత దుర్మార్గంగా అబద్దపు వార్తలు చేయడం బిఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ కొని నెల జీతాలు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై సంబంధంలేని, సబ్జెక్ట్ లేని వార్తలతో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. నా 35ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరి దగ్గర రూపాయి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్నాని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా సన్న బియ్యంతో పాటు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు పంపిణి చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని చెప్పారు.





# అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు

నిజామాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్దతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది.

అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామం, సర్వే సందర్భంగా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నాం, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపడతాం అన్నారు. పేదలకు కేటాయించే ఇంటి స్థలాలు భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలకు గురికాకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే భూముల సర్వే నిర్వహిస్తున్నాం.

నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తో కలిసి పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని పిసిసి చీఫ్ తెలిపారు. కొత్త తరగతి గదులతో విద్యార్థులకు మరింత మెరుగైన, అనుకూలమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ శ్రీమతి ఉ మారాణి , డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి , బొబ్బిలి రామకృష్ణ , కవిత, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967